/manamnews
www.manamnews.com

# మనం
జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
ఆదివారం
27-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 233
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, ఆదివారం, తిథి : ఏకాదశి సా.09.32 వరకు, నక్షత్రం: మూల, ఉ:07.16 వరకు, వర్జ్యం: మ.12.24-01.50 వరకు, దుర్ముహూర్తం: ఉ.04.50-05.40 వరకు, రాహుకాలం: మ.04.57-06.30 వరకు



## శివశక్తి పాయింట్ వద్ద రోవర్ చక్కర్లు..

మరో వీడియో షేర్ చేసిన ఇస్రో

2

ప్రధాని ప్రకటన చరిత్రాత్మకం : అమిత్ షా



## భానుడిపై పరిశోధనలకు ఇస్రో సిద్ధం..

సెప్టెంబరు 2న ఆదిత్య-ఎల్ 1 ప్రయోగం

**బెంగళూరు, ఆగస్టు 26 :** జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3ని విజయవంతంగా దించి అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్రను లిఖించింది భారత్ అంతరిక్ష పరిశోధన సంస్థ. ఇప్పుడు అదే ఉత్సాహంపై సూర్యుడి రహస్యాలను కనుగొనేందుకు ఇస్రో సిద్ధమైంది. సెప్టెంబరు 2వ తేదీన ఆదిత్య-ఎల్ 1 ప్రయోగం చేపట్టనుంది. ఈ విషయాన్ని ఇస్రో అధికారి ఒకరు వెల్లడించారు. సెప్టెంబరు 2న ఈ ప్రయోగం చేపట్టే అవకాశాలున్నాయి అని సదరు అధికారి తెలిపారు. ఇప్పటికే ఈ ఉపగ్రహాన్ని సతీశ్ ధవన్ ..మిగతా 2లో

Chandrayaan-3



# జై విజ్ఞాన్ జై అనుసంధాన్

విదేశీ పర్యటన నుంచి నేరుగా ఇస్రోకి చేరిక

ఇది అసాధారణ విజయం

శాస్త్రవేత్తలకు ప్రధాని అభినందనలు, ప్రశంసలు

భారత్ వెలుగు దిక్సూచిగా మారిందని కితాబు

ఇంటిపైనే కాదు.. చంద్రుడిపైనా మన త్రివర్ణ పతాకం

విజయాల స్ఫూర్తితో గగన్‌యాన్‌కు సిద్ధమవుదాం

ప్రధాని నరేంద్ర మోడీ

పూర్తి వివరాలు.. 2లో

## ఆగస్టు 23 జాతీయ అంతరిక్ష దినోత్సవం

చంద్రయాన్-3 దిగిన ప్రదేశానికి 'శివశక్తి' పాయింట్‌గా నామకరణం

చంద్రయాన్-2 కూలిపోయిన ప్రదేశానికి 'తిరంగా' పేరు

గతంలో ఎవరూ సాధించని విజయాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు సాధించారు.. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ దూసుకెళ్తోంది.. మన దేశం ప్రపంచానికి దిక్సూచిగా మారింది. దక్షిణాఫ్రికాలో పర్యటిస్తున్నప్పటికీ, నా మనసంతా చంద్రయాన్-3పైనే ఉంది.. ఇస్రో సాధించిన విజయం చాలా గర్వకారణం.. ఈ విజయం అసాధారణమైనది.. అంతరిక్ష చరిత్రలో భారత్ సరికొత్త చరిత్రను సృష్టించింది.. విజ్ఞానాన్ని మానవ కల్యాణం కోసం వినియోగించాలి.. మీ వైజ్ఞానిక సేవలకు గౌరవ వందనం చేస్తున్నాను..

- ప్రధాని

సృష్టికి ఆధారం నారీశక్తి.. చంద్రయాన్-3లో మహిళలు తమ సత్తాను ప్రపంచానికి చాటిచెప్పారు.. చంద్రయాన్-3 కోసం మహిళలు చేసిన కృషి ప్రశంసనీయం.. ప్రపంచంలో ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపగలమని మనం నిరూపించాం..

- ప్రధాని మోడీ

## అందుకే 'శివశక్తి' పేరు సూచించా: మోడీ



## సిలిండర్ పేలి 10మంది సజీవదహనం

మరో 20 మంది గాయాలు

రైల్లోకి అక్రమంగా తీసుకొచ్చిన సిలిండర్‌పై టీ చేస్తుండగా ప్రమాదం

ప్రమాద సమయంలో బోగీలో 65 మంది ఉన్నట్లు రైల్వే అధికారులు వెల్లడి

మృతుల కుటుంబాలకు రూ.10లక్షల పరిహారం..

మదురై రైలు ప్రమాదంపై దీదీ దిగ్భ్రాంతి

**మదురై, ఆగస్టు 26:** తమిళనాడులో ఘోర రైలు ప్రమాదం చోటు చేసుకుంది. మదురై రైల్వే స్టేషన్‌లో ఆగి ఉన్న రైలు బోగీ (ప్రైవేటు పార్టీ కోచ్)లో అగ్నిప్రమాదం సంభవించింది. శనివారం తెల్లవారుజామున 5.15 గంటల ప్రాంతంలో జరిగిన ఈ దుర్ఘటనలో 10 మంది దుర్మరణం చెందారు. రైల్లోకి అక్రమంగా తీసుకొచ్చిన సిలిండర్‌పై టీ చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు దక్షిణ రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ ప్రైవేటు ..మిగతా 2లో

### మంచిమాట

నీకంటూ ఒక లక్ష్యం ఏర్పరుచుకోకపోతే, ఎవరో ఒకరు తమ లక్ష్యం కోసం నిన్ను వాడుకుంటారు.

శుభోదయం

# అన్నిరంగాల్లో జగన్ విఫలం



వైసీపీ అక్రమాలపై పోరాడాల్సిందే

జగన్ పని అయిపోయింది

మరో ఆరు నెలల్లో ఇంటికి పోవడం ఖాయం

జగన్‌ను చూసి ప్రజాస్వామ్యం సిగ్గుపడుతోంది

వైసీపీ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తోంది

టిడిపి సర్వ సభ్య సమావేశంలో చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 26 (మనం న్యూస్):** వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయ్యిందని, ఈ ప్రభుత్వాన్ని సాగనంపాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. లేకుంటే రాష్ట్రం మరింత ప్రమాదంలో పడగలదన్నారు. టీడీపీ సర్వసభ్య సమావేశంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. టీటీడీ సభ్యుల నియామకంపై కూడా స్పందించారు. మద్యం స్కాంలో ఉన్న వ్యక్తికి టీటీడీ బోర్డులో సభ్యునిగా స్థానం కల్పిస్తారా..?. అప్రూవరుగా మారడం అంటే.. తప్పుడు పని చేశానని ఒప్పుకోవడమే. అలాంటి వ్యక్తికి టీటీడీ బోర్డులో ఎలా స్థానం కల్పిస్తారు?. టీటీడీ సభ్యుల నియామకం సహా ..మిగతా 2లో



# టీటీడీ పాలకమండలి నియామకం

రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారన్న విమర్శలు

దేవుడిపట్ల భక్తిలేని వారిని నియమించారు

ప్రభుత్వ తీరుపై బీజేపీ, టీడీపీ ఆగ్రహం

**అమరావతి, ఆగస్టు 26 (మనం న్యూస్):** టీటీడీ పాలకమండలి విషయంలో ప్రభుత్వం వరుసగా వివాదాలకు కేంద్రంగా మారుతోంది. తాజాగా చేపట్టిన పాలక మండలి నియామకంపై దుమారం చెలరేగుతోంది. టిటిడిని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారన్న విమర్శలు వచ్చాయి. 2021లో 25మందితో కూడిన నూతన జాబితాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసింది. అలాగే 50మందిని ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించింది. 80 మందితో టీటీడీ పాలకమండలి సిద్ధమైంది ఏర్పాటుతో పెద్ద వివవాదమే రేగింది. ఈఓగా పనిచేస్తున్న ధర్మారెడ్డిని ఐదేళ్ల పాటు వివిధ పదవుల్లో అక్కడే కొనసాగించడంపై కూడా విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా టీటీడీ చైర్మన్‌గా భూమన కరణాకరరెడ్డి నియామకం సైతం వివాదాస్పదం అయింది. భూమన హిందువు కాదంటూ పలు ఆరోపణలు సైతం వచ్చాయి. భక్తులపై చిరుతల దాడులు, నడక మార్గంలో వన్య ప్రాణుల సంచారం, భక్తుల భద్రతకు టీటీడీ చర్యలు తీసుకోలేదంటూ విమర్శలు వెల్లువెత్తాయి. కాలినడకన శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు కర్రలు ఇస్తామని టీటీడీ చెప్పడంపై సైతం సోషల్ మీడియాలో ట్రోల్స్ వెల్లువెత్తాయి. టీటీడీ పాలక మండలి సభ్యులను ఏపీ ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఇందులో 24 మందికి బోర్డు సభ్యులుగా అవకాశం కల్పించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. మహారాష్ట్ర నుంచి ముగ్గురిని తీసుకున్నారు. తెలంగాణ నుంచి ఇద్దరికి మాత్రమే అవకాశం దక్కింది. ఈ సభ్యులంతా దేవాలయం ఆధ్యాత్మిక పవిత్రత, ఆర్థిక పారదర్శకత.. సమర్థవంతమైన పనితీరును నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తారు. కొద్దిరోజుల క్రితమే టీటీడీ చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యే కోటాలో పోన్నాడ సతీష్, సామినేని ఉదయభాను, తిప్పేస్వామికి అవకాశం దక్కింది. తెలంగాణ నుంచి శరత్ చంద్రారెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ రంజీత్ కుమార్ సతీమణి సీతారెడ్డికి చోటు దక్కింది. కడప నుంచి మాసీమ బాబు, యానదయ్య, కర్నూలు నుంచి ..మిగతా 2లో

## బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ

45 రోజుల పాటు బాబు పర్యటన

అచ్చన్నాయుడు వెల్లడి



**అమరావతి, ఆగస్టు 26 (మనం న్యూస్):** సెప్టెంబరు 1 నుంచి 45రోజుల పాటు 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ' పేరిట చంద్రబాబు పర్యటన రాయలసీమ నుంచి ప్రారంభమవుతుదని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు నేతఅత్వంలో ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన అచ్చెన్నాయుడు.. వైసిపి ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ ..మిగతా 2లో



## స్టీల్‌ప్లాంట్‌పై కేఏ పాల్ డెడ్‌లైన్..

లేకపోతే ఆమరణ నిరాహార దీక్ష..!

స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేసేందుకు సిద్ధమైంది : కేఏ పాల్

**విశాఖ, ఆగస్టు 26 (మనం న్యూస్):** విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ సాధించిన స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేసేందుకు సిద్ధమైంది కేంద్ర ప్రభుత్వం.. అయితే, దీనికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు సాగుతున్నా యి.. ఇప్పుడు సీన్లోకి ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ వచ్చారు.. స్టీల్ ప్లాంట్‌ను అమ్మబోమని కేంద్రం అధికార ప్రకటన చేయకపోతే.. సోమవారం నుంచి ఆమరణ ..మిగతా 2లో

## జగన్ బటన్‌కు పవర్ పోయింది

అప్పులిచ్చే వారు లేక డబ్బులు పడడం లేదు

పన్నులు, ఛార్జీలు పెంచుతూ ప్రజలపై భారం

అప్పులు తెస్తూ సంక్షేమం అంటూ పోజులు

రచ్చబండ కార్యక్రమంలో లోకేశ్



**విజయవాడ, ఆగస్టు 26 (మనం న్యూస్):** జగన్ తనది బటన్ ప్రభుత్వం అని పదే పదే చెబుతున్న జగన్ బటన్‌కి ఇప్పుడు పవర్ పోయిందని టిడిపి నేత లోకేశ్ ఎద్దేవాచేశారు. అభివృద్ధి చేసి సంక్షేమం చెయ్యాలి. జగన్ అప్పు చేసి సంక్షేమం చేస్తున్నాడని మండిపడ్డారు. ఇప్పుడు అప్పుఇచ్చే వాడు లేక బటన్ నొక్కినా డబ్బులు పడటం లేదన్నారు. జగన్ ప్రజలపై భారం వేసి సంక్షేమం అంటున్నాడు. కరెంట్ ఛార్జీలు 9 సార్లు పెంచాడు, ఆర్టీసి ఛార్జీలు 3 సార్లు పెంచాడు, ఇంటి పన్ను, చెత్త పన్ను, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజల రక్తం తాగుతున్నాడు. జగన్‌ది బటన్ ప్రభుత్వం కాదు బఫూన్ ప్రభుత్వం. దేశం మొత్తం ఏపీ వైపు చూసి నవ్వుతున్నారు. రాజధాని లేని రాష్ట్రం ఏది? పవర్ లేని రాష్ట్రం ఏది? క్రాప్ హాలిడే ఉన్న రాష్ట్రం ఏది? ఆక్వా హాలిడే ఉన్న రాష్ట్రం ఏది?. జగన్ ఏపీ పరువు తీశాడు. టీడీపీ ది సైకిల్ పాలన. సైకిల్‌కు రెండు చక్రాలు వెనక చక్రం అభివృద్ధి, ముందు చక్రం సంక్షేమం. అభివృద్ధితో వచ్చిన ఆదాయంతో రూ.200 పెన్షన్ రూ.2000 వేలు చేశాం. చంద్రన్న భీమా, పెళ్లి కానుక, పండుగ కానుకలు ఇచ్చాం. టీడీపీ హయాంలో కరెంట్ ఛార్జీలు, పన్నులు, ఆర్టీసి ఛార్జీలు పెంచలేదు. జగన్ ప్రభుత్వం ..మిగతా 2లో

## భానుడిపై పరిశోధనలకు ఇస్రో సిద్ధం..

(మొదటిపేజీ తరువాయి)

స్పేస్ సెంటర్ (షార్)కు తీసుకొచ్చారు. పీఎస్ఎల్వీ-సి57 వాహకనౌక.. ఆదిత్య-ఎల్ 1ను మోసుకుని నింగిలోకి దూసుకెళ్లనుంది. కరోనాగ్రఫీ పరికరం సాయంతో సౌర వాతావరణాన్ని లోతుగా పరిశోధించడమే ఈ ప్రాజెక్టు ఉద్దేశం. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ, ఆస్ట్రేలియా, ఇతర దేశాల అంతరిక్ష సంస్థల సాయంతో ఇస్రో సౌర అధ్యయన ప్రక్రియను చేపట్టనుంది.

**ఆదిత్య-ఎల్ 1 విశేషాలు..**

సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ఇస్రో చేపడుతున్న తొలి మిషన్ ఇది. 1500 కిలోల బరువున్న శాటిలైట్ ఇది.

భూమి నుంచి సూర్యుని దిశగా 1.5 మిలియన్ కిలోమీటర్ల దూరంలోని లాగ్రాంజ్ పాయింట్ 1 (ఎల్ 1) చుట్టూ ఉన్న కక్ష్యలో దీన్ని ప్రవేశపెట్టనున్నారు. ఈ కక్ష్యలోకి పంపించడం ద్వారా గ్రహణాలతో సంబంధం లేకుండా సూర్యుడిని నిరంతరం అధ్యయనం చేసేందుకు వీలు లభిస్తుంది.

ఆదిత్య-ఎల్ 1 మొత్తం ఏడు పేలోడ్లను మోసుకెళ్లనుంది. ఇందులో ప్రధానమైన 'విజిబుల్ ఎమిషన్ లైన్ కొరోనాగ్రాఫ్ (వీఈఎల్సీ)తో పాటు సోలార్ అల్ట్రావైలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్, ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్పెరిమెంట్, ప్లాస్మా అనలైజర్ ప్యాకేజ్ ఫర్ ఆదిత్య, సోలార్‌లో ఎనర్జీ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్, హైఎనర్జీ ఎల్-1 ఆర్బిటింగ్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్, మ్యాగ్నెటోమీటర్ పేలోడ్లను అమర్చనున్నారు.

సూర్యగోళం నుంచి ప్రసరించే అత్యంత శక్తిమంతమైన కాంతి ప్రభావాన్ని అధ్యయనం చేసేందుకు అనువుగా ఈ పేలోడ్లను రూపొందించారు. ఈ పేలోడ్లు ఎలక్ట్రోమ్యాగ్నెటిక్, మ్యాగ్నెటిక్ ఫీల్డ్ డిటెక్టర్ల సాయంతో సూర్యుడిలోని పొరలైన ఫొటోస్ఫియర్, క్రోమోస్ఫియర్, వెలుపల ఉండే కరోనాను అధ్యయనం చేస్తాయి.

ఎల్-1 ప్రదేశానికి ఉన్న సానుకూలతల దృష్ట్యా నాలుగు పరికరాలు నేరుగా సూర్యుడిని అధ్యయనం చేస్తాయి. మిగతా మూడు సాధనాలు.. సమీపంలోని సౌర రేణువులు, అయస్కాంత క్షేత్రాల గురించి శోధిస్తాయి.

ఈ నెల 23న చంద్రయాన్-3 ల్యాండర్ జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన విషయం తెలిసిందే. అందులోని రోవర్ చంద్రుడి ఉపరితలంపై పరిశోధనలు సాగిస్తోంది.





# జై విజ్ఞాన్.. జై అనుసంధాన్

బెంగళూరు, ఆగస్టు 26 (మనం న్యూస్): చంద్రయాన్-3 ద్వారా అసాధారణ విజయం నమోదు చేశామని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఈ మేరకు ఇస్రో శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేస్తున్నట్లు భావోద్వేగానికి గురయ్యారు. చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించేందుకు.. విదేశీ పర్యటన ముగించుకొని ప్రధాని నేరుగా బెంగళూరుకు వచ్చారు. విమానాశ్రయం వద్దకు వచ్చిన అభిమానులకు మోదీ అభివాదం చేశారు. అక్కడి నుంచి నేరుగా పీణ్యలోని ఇస్రో కేంద్రానికి వెళ్లి.. శాస్త్రవేత్తలను అభినందించారు. ఈ సందర్భంగా చంద్రయాన్-3 ప్రయోగం తీరును ప్రధానికి ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వివరించారు. అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. 'జై విజ్ఞాన్.. జై అనుసంధాన్' నినాదం ఇచ్చారు. ఇస్రో సాధించిన విజయం చాలా గర్వకారణం. చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ సమయంలో దక్షిణాఫ్రికాలో ఉన్నా. నా మనసంతా చంద్రయాన్-3 విజయంపైనే ఉంది. విజయం పట్ల శాస్త్రవేత్తలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఇది అసాధారణ విజయం. చంద్రుడిపై భారత్ అడుగుపెట్టింది. అంతరిక్ష చరిత్రలో సరికొత్త చరిత్ర సృష్టించాం. ఇప్పుడు భారత్ చంద్రుడిపై ఉంది. మన సత్తా ఏమిటో ప్రపంచానికి చాటాం. ప్రపంచంలో ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపగలమని నిరూపించాం. గతంలో ఎవరూ చేయలేనిది ఇప్పుడు ఇస్రో చేసింది చంద్రయాన్-3 దిగిన ప్రదేశానికి శివశక్తి పేరు పెట్టుకుందాం. 2019లో చంద్రయాన్-2 క్రాష్ ల్యాండ్ అయిన ప్రదేశానికి గుర్తింపునిస్తూ దానిని 'తిరంగా పాయింట్' అని పిలుచుకుందాం. చంద్రయాన్ -2 వైఫల్యంతో మనం వెనకడుగు వేయలేదు. మరింత పట్టుదలతో పనిచేసి చంద్రయాన్ -3 విజయం సాధించాం. ఇప్పుడు ప్రతి ఇంటిపైనే కాదు.. చంద్రుడిపైనా త్రివర్ణ పతాకం ఎగురుతోంది.. శాస్త్ర, సాంకేతికరంగాల్లో భారత్ దూసుకెళ్తోంది. ప్రపంచానికే భారత్ దిక్సూచిగా మారుతోంది. చంద్రయాన్-3 కృషిలో మహిళా శాస్త్రవేత్తలు ఉండటం గర్వకారణం. మన నారీ శక్తి ఏమిటో ప్రపంచానికి మరోసారి చాటాం. ఇస్రో సాధించిన విజయం ఎన్నో దేశాలకు స్ఫూర్తినిస్తుంది

**ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం**

'మేకిన్ ఇండియా' ఇప్పుడు చంద్రుడి వరకు సాగింది. మంగళ్యాన్, చంద్రయాన్ విజయం స్ఫూర్తిని కొనసాగిద్దాం. ఈ విజయాల స్ఫూర్తితో గగన్‌యాన్‌కు సిద్ధమవుదాం. ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవంగా నిర్వహించుకుందాం. అంతరిక్ష విజ్ఞానంతో ఎన్నో ఫలితాలు అందుకోవాలి. వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లో ఈ విజ్ఞానం ఉపయోగపడాలి. తుపానులను అంచనా వేయడంలో మరింత నైపుణ్యం సాధించాలి. వాతావరణ మార్పులను మరింత కచ్చితంగా తెలుసుకోవాలి అని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.

## అందుకే 'శివశక్తి' పేరు సూచించా: మోడీ

న్యూఢిల్లీ: చంద్రయాన్-3 దిగిన ప్రదేశానికి శివశక్తి పేరు సూచించడం వెనక ఉన్న కారణాన్ని ప్రధాని మోడీ వివరించారు. బెంగళూరు నుంచి ఢిల్లీ చేరుకున్న ఆయన.. విమానాశ్రయం వెలుపల బీజేపీ నేతలు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. 'చంద్రయాన్- 3 దిగిన ప్రాంతానికి శివశక్తి అని పెట్టాం. మనం శివ అనే పదాన్ని శుభంగా భావిస్తాం. దేశంలోని నారీ మణుల గురించి మాట్లాడే సమయంలో శక్తి పదాన్ని వాడుతాం. ఆ పేరు వెనక ఉద్దేశం అదే. అలాగే చంద్రయాన్-2 క్రాష్ ల్యాండ్ అయిన ప్రదేశానికి గుర్తింపునిస్తూ దానిని 'తిరంగా పాయింట్' అని పిలుచుకుందాం అని అన్నారు. 'నేను బ్రిక్స్ సదస్సు కోసం దక్షిణాఫ్రికా వెళ్లాను. ఆ సమయంలో చంద్రయాన్-3 విజయంపై ప్రపంచ దేశాల నుంచి ఎన్నో అభినందన సందేశాలు వచ్చాయి' అని చెప్పారు.

**ఆ పది రోజులు కాస్త ఓపిక పట్టండి: మోడీ**

'జీ20 సదస్సు నేపథ్యంలో ఢిల్లీ ప్రజలకు మరింత బాధ్యతలు ఉన్నాయి. సెప్టెంబర్ 5 నుంచి 15 వరకు భారీ సంఖ్యలో అతిథులు రానున్నారు. ట్రాఫిక్ నిబంధనల్లో మార్పులు రానున్నాయి. దాని వల్ల మీకు అసౌకర్యం కలగొచ్చు. ఈ విషయంలో నేను మీకు ముందుగానే క్షమాపణలు తెలియజేస్తున్నాను' అని అన్నారు.

ఇదిలా ఉంటే.. మోడీ మాట్లాడుతున్న సమయంలో ఓ వ్యక్తి అస్వస్థతకు గురయ్యారు. దీనిని గమనించిన ప్రధాని.. తక్షణమే తన వ్యక్తిగత వైద్యులకు సూచన చేశారు. ఆ వ్యక్తి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలని ఆదేశించారు.

## శివశక్తి పాయింట్ వద్ద రోవర్ చక్కర్లు..

బెంగళూరు: జాబిల్లి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా అడుగుపెట్టిన రోవర్.. చంద్రుడి ఉపరితలంపై పరిశోధనల్లో నిమగ్నమైంది. అయితే, చంద్రయాన్-3 ల్యాండర్ మాడ్యూల్ సురక్షితంగా దిగిన తర్వాత.. ఆ చారిత్రక క్షణాల దృశ్య మాలికను ఇస్రో సోషల్‌మీడియాతో పంచుకుంటోంది. తాజాగా రోవర్‌కు సంబంధించిన మరో వీడియోను షేర్ చేసింది. అందులో ల్యాండర్ నుంచి బయటకు వచ్చిన తర్వాత జాబిల్లి ఉపరితలంపై రోవర్ నడుచుకుంటూ వెళ్లిన దృశ్యాలు ఉన్నాయి. 'చంద్రుడి రహస్యాలను తెలుసుకునేందుకు ప్రజ్ఞాన్ రోవర్.. శివశక్తి పాయింట్ వద్ద చక్కర్లు కొడుతోంది' అని ఇస్రో ఈ సందర్భంగా రాసుకొచ్చింది. అంతకుముందు, విక్రమ్ ల్యాండర్ చంద్రుడిపై దిగుతున్న వీడియోను, అందులో నుంచి రోవర్ జారుకుంటూ బయటకు వచ్చిన వీడియోలను కూడా ఇస్రో విడుదల చేసింది.

కాగా.. జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 దిగిన ప్రదేశానికి ప్రధాని మోదీ శివశక్తి అని పేరు పెట్టిన విషయం తెలిసిందే. ఈ ఉదయం బెంగళూరులోని ఇస్రో శాస్త్రవేత్తలను కలిసి అనంతరం.. ప్రధాని ఈ ప్రకటన చేశారు. అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించిన శాస్త్రవేత్తలను ఆయన అభినందించారు.



## ప్రధాని ప్రకటన చరిత్రాత్మకం: అమిత్ షా

న్యూఢిల్లీ: ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 చంద్రుడిపై అడుగుపెట్టిన ఆగస్టు 23వ తేదీని ప్రధాని మోడీ జాతీయ అంతరిక్ష దినోత్సవంగా ప్రకటించడాన్ని కేంద్రం హోంశాఖ మంత్రి అమిత్షా స్వాగతించారు. ప్రధాని చేసిన ఈ ప్రకటన భారత్ సాధించిన అపూర్వ విజయాన్ని భావితరాలు గుర్తు పెట్టుకునేందుకు దోహదం చేస్తుందని అన్నారు. అంతేకాకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు శాస్త్రవేత్తలకు స్ఫూర్తినిస్తుందని చెప్పారు. ఢిల్లీలో నిర్వహించిన ఓ సమావేశంలో అమిత్ షా మాట్లాడుతూ.. నిజమైన నాయకుడు అన్ని వేళలా ప్రజలకు అండగా ఉంటాడని, చంద్రయాన్-3 కోసం అహర్నిశలు శ్రమించిన శాస్త్రవేత్తలను ప్రత్యక్షంగా కలిసేందుకు ప్రధాని మోడీ విదేశాల నుంచి నేరుగా బెంగుళూరుకు వెళ్లడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. చంద్రయాన్-2 విఫలమైన సందర్భంలోనూ అప్పటి ఇస్రో ఛైర్మన్ శివన్ను మోడీ ఓదార్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బెంగళూరులో శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రధాని చేసిన స్ఫూర్తిదాయక ప్రసంగం.. భారతదేశం సాధించిన అద్భుత విజయానికి నిదర్శనమని అమిత్ షా అన్నారు. ఆగస్టు 23ను అమిత్ షా ఓ చారిత్రక దినంగా అభివర్ణించారు. చంద్రయాన్-3 విజయానికి గుర్తుగా చంద్రుడిపై ల్యాండర్ దిగిన ప్రాంతాన్ని 'శివశక్తి' అని, చంద్రయాన్-2 కూలిపోయిన ప్రదేశానికి 'తిరంగా' అని ప్రధాని పేరు పెట్టిన విషయాన్ని గుర్తు చేస్తూ.. ఏ వైఫల్యం శాశ్వతం కాదనే విషయాన్ని అందరికీ గుర్తు చేసేందుకే మోడీ ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.

## సిలిండర్ పేలి 10 మంది సజీవదహనం

(మొదటిపేజీ తరువాయి)

పార్టీ కోచ్ ఆగస్టు 17న ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూ నుంచి తన ప్రయాణాన్ని ప్రారంభించింది. శుక్రవారం నాగర్‌కోయిల్ జంక్షన్ వద్ద దీన్ని పునలూరు-మదురై ఎక్స్‌ప్రెస్ రైలుకు అటాచ్ చేశారు. నిన్న రాత్రి మదురై రైల్వే స్టేషన్ వద్ద దీన్ని డిటాచ్ చేసి స్టాబ్లింగ్ లైన్లో నిలిపి ఉంచారు. అయితే, ఈ ప్రైవేట్ పార్టీ కోచ్లో ప్రయాణిస్తున్న వారిలో ఒకరు రైల్లోకి రహస్యంగా గ్యాస్ సిలిండర్ను తీసుకొచ్చారు. శనివారం తెల్లవారుజామున దానిపై టీ చేస్తుండగా అది ఒక్కసారిగా పేలింది. దీంతో మంటలు చెలరేగాయి. చూస్తుండగానే బోగీ అంతా వ్యాపించాయి. మంటలను గుర్తించిన కొంతమంది ప్రయాణికులు వెంటనే బోగీ నుంచి కిందకు దిగారు. సమాచారమందుకున్న రైల్వే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. ఈ ఘటనలో 10మంది మృతి చెందగా.. మరో 20 మంది గాయపడ్డారు. ప్రమాద సమయంలో బోగీలో 65 మంది ఉన్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ఘటనపై దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

**రూ.10లక్షల పరిహారం..**

ఘటనపై రైల్వే శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ ప్రైవేటు పార్టీ కోచ్ను ఐఆర్సీటీసీ పోర్టల్ నుంచి ఎవరైనా బుక్ చేసుకోవచ్చు.

**మదురై రైలు ప్రమాదంపై దీదీ దిగ్భ్రాంతి**

ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విచారం వ్యక్తం చేశారు. ప్రయాణికుల భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని రైల్వేని కోరారు. సోషల్ మీడియాలో బెనర్జీ పోస్ట్ చేస్తూ, రైల్వేలో మరో విషాద సంఘటన జరిగింది. మరణించిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. ప్రమాదంపై విచారణ జరిపిన తర్వాత త్వరలో బాధ్యతలు పరిష్కరించబడతాయని ఆశిస్తున్నాను. భద్రత, మానవ జీవితం పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని నేను రైల్వే అధికారులను కోరుతున్నానని దీదీ పేర్కొన్నారు.

## జగన్ బటన్‌కు పవర్ పోయింది

(మొదటిపేజీ తరువాయి)

పంచాయతీ రాజ్ వ్యవస్థను నాశనం చేశాడు. పంచాయతీ డబ్బులు కాజేసాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సర్పంచుల గౌరవం నిలబెడతాం. ముసునూరుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, కొత్త రోడ్లు వేస్తాం. చింతలపూడి ప్రాజెక్టు రెండేళ్లలోనే పూర్తి చేస్తాం. ఇక్కడ ఎమ్మెల్యే కంటే ఆయన అబ్బాయి కేటు గాడు. భూకబ్జాలు, ఇసుక దోపిడి, గ్రావెల్ దోపిడికి నూజివీడుని కేర్ ఆఫ్ అడ్రస్‌గా మార్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నూజివీడులో జరిగిన భూకబ్జాలు ఇతర అరాచకాలపై సిట్ వేసి అవినీతి బయటపెడతాం' అని యువనేత హెచ్చరించారు.ఉమ్మడి కృష్ణా జిల్లా యువగళం పాదయాత్రలో భాగంగా నూజివీడు నియోజకవర్గం ముసునూరు గ్రామస్తులతో నారా లోకేశ్ రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో జగన్ విఫలం

(మొదటిపేజీ తరువాయి)

జగన్ చేస్తున్న అన్ని తప్పిదాలను ప్రజలకు వివరించాలి.' చంద్రబాబు టీడీపీ నేతలకు సూచించారు. '98 శాతం హామీల అమలంటూ అబద్దాలు చెబుతున్నారు. పథకాల్లో భారీగా కోతలేశారు. విపరీతంగా కరెంట్ ఛార్జీలు పెంచారు. రూ. 50 వేల కోట్లను ప్రజలపై విద్యుత్ భారం వేశారు. ఉచిత విద్యుత్ విషయంలో రైతులనూ ఇబ్బంది పెట్టారు. అధికారంలోకి వచ్చాక కరెంట్ ఛార్జీలను పెంచం. ఇసుకను దోచేస్తున్నారు. ఇసుక దోపిడీకి వ్యతిరేకంగా ఇసుక సత్యాగ్రహం పేరుతో ఆందోళన కార్యక్రమాలు చేపడతాం. నా ఇసుకపై నీ పెత్తనం ఏంటి అని ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలి. భవిష్యత్తులో వైసీపీ నేతల బట్టలిప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. జగన్, పెద్దిరెడ్డి, జేగ్యాంగ్ రూ.40 వేల కోట్ల విలువైన ఇసుకను దోచేశారు. పోలవరాన్ని గోదాట్లో ముంచేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను విధ్వంసం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక పోలవరాన్ని పట్టాలెక్కించారు. రాజధానితో మూడు ముక్కలాట ఆడారు. రాజధాని ఏదంటే చెప్పుకోలేని పరిస్థితికి తెచ్చారు. కేంద్ర పథకాలకు వాటాలివ్వలేని పరిస్థితుల్లో ఏపీ ఉంది. రూ.10 లక్షల కోట్లు అప్పు చేశారు. ధరలన్నీ పెంచేశారు. ఒక్క ఇండస్ట్రీ లేదు.. ఒక్కరికీ ఉద్యోగం లేదు. కానీ జగన్ అండ్ కంపెనీ అందర్నీ దోచుకుని.. తిరుగులేని విధంగా తయారైంది.' అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తప్పుడు సర్వేలతో ప్రజలను మభ్యపెడుతూ.. వైసీపీ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తోందని చంద్రబాబు విమర్శించారు. తన 45 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో ఇలాంటి అమానుషమైన, పనికిమాలిన ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదన్నారు. రాజకీయ కక్ష సాధిస్తూ ఎక్కడికక్కడ విధ్వంసం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో నూటికి నూరు శాతం చిత్తుచిత్తుగా వైసీపీ ఓడిపోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జగన్ పని అయిపోయింది. మరో ఆరు నెలల్లో ఇంటికి పోవడం ఖాయం. జగన్‌ను చూసి ప్రజాస్వామ్యం సిగ్గుపడుతోంది. జగన్ను భరించే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరు. దేవుడు స్క్రిప్ట్ తిరగరాశాడు. అదే వైసీపీ పతనం. ప్రజల్లో మమేకమై వైసీపీ ఆగడాలు అరికడతాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఓటర్లు టీడీపీ వైపే ఉన్నారు. ఇండియాటుడే ఓటర్ సర్వే ప్రకారం రానున్న ఎన్నికల్లో టీడీపీకు 15 ఎంపీ స్థానాలు రావడం ఖాయం. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్గా తెలుగుదేశం పార్టీ నిలిచింది. నాలుగున్నర ఏళ్లలో ఏం నష్టపోయామో ప్రజలకు చెప్పాలి. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలంతా మాతో కలిసి రావాలి. నిన్నిక భరించలేం.. బై బై జగన్ .. ఇదే అందరి నినాదం కావాలి. ఇసుక దోపిడీకి వ్యతిరేకంగా ఎల్లుండి నుంచి ఆందోళనలు. జగన్, పెద్దిరెడ్డి, జే-గ్యాంగ్.. రూ.40వేల కోట్ల విలువైన ఇసుక దోచేశారు. 98శాతం హామీలు అమలు చేశామంటూ వైసీపీ చెప్పేవన్నీ అబద్ధాలే. తితిదే బోర్డు సభ్యులుగా నేరగాళ్లకు స్థానం కల్పిస్తారా? జగన్ మళ్లీ వస్తే రాష్ట్ర పరిస్థితి ఏంటో ప్రజలకు వివరించాలి. బాబు భరోసా.. భవిష్యత్తుకు గ్యారెంటీ.. అనేదే మన నినాదం అని చంద్రబాబు పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.



# టీటీడీ పాలకమండలి నియామకం

(మొదటిపేజీ తరువాయి)

సీతారామిరెడ్డి, గోదావరి జిల్లా నుంచి సుబ్బారాజు, సిద్దారాఘరావు కుమారుడు సుధీర్, అనంతపురం నుంచి అశ్వథామ నాయక్ పేర్లు ఖరారు అయ్యాయి. ఇక మహారాష్ట్ర నుంచి అమోల్ కాలే, సౌరభ్ బోరా, మిలింద్ నర్వేకర్, తమిళనాడు నుంచి డాక్టర్ శంకర్,కృష్ణమూర్తి, కర్నాటక నుంచి దేశ్ పాండేకు అవకాశం కల్పించారు. టీటీడీ పాలకమండలిలో పెనక శరత్ చంద్రారెడ్డి, కేతన్ దేశాయ్ పేర్లు ఉండటంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో పెనక శరత్ చంద్రారెడ్డి అరెస్ట్ అయ్యారు. ఆ తరువాత బెయిల్‌పై విడుదలయ్యారు. ఈయన ఎంపీ విజయసాయిరెడ్డి అల్లుడికి సోదరుడు. అలాగే 2001లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్‌గా అక్రమాలకు పాల్పడిన గుజరాత్‌కు చెందిన యూరాలజిస్ట్ కేతన్ దేశాయ్‌కి బోర్డు సభ్యునిగా పదవి ఇవ్వడంపై విమర్శలు వస్తున్నాయి. టీటీడీ బోర్డు రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందని మరోసారి సీఎం జగన్ నిరూపించారని బీజేపీ అధ్యక్షుడు పురంధేశ్వరి విమర్శించారు ఆరోపించారు. శరత్ చంద్రారెడ్డి, కేతన్ దేశాయ్‌ని బోర్డు సభ్యుల్లో స్థానం కల్పించడంపై మండిపడ్డారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో శరత్ చంద్రారెడ్డి పాత్రధారుడుగా ఉంటే, ఎంసీఐ స్కామ్‌లో కేతన్ దేశాయ్ దోషిగా ఉన్నారని గుర్తు చేశారు. తిరుమల తిరుపతి పవిత్రత మసకబారేలా ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఖండిస్తున్నామన్నారు. టిటిడి పాలక మండలి ప్రకటనపై సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతీ ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన టీటీడీ బోర్డు సభ్యుల్లో చాలా మంది దేవుని సేవకు అర్హత లేనివాళ్లేనని మండిపడ్డారు. దేవస్థానం రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారని సోషల్ మీడియా ఎక్స్ (ట్విట్టర్)లో ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల పవిత్రతకు మచ్చ తెచ్చే విధానాన్ని బీజేపీ ఖండిస్తోందని పురందేశ్వరి పేర్కొన్నారు. టీటీడీనీ కమర్షియల్ చేసేశారని.. కేవలం ఆదాయవనరుగా చూస్తున్నారని టీటీడీ బోర్డు మాజీ మెంబర్ బోండా ఉమ విమర్శించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ముద్దాయి శరత్ చంద్రా రెడ్డికి.. పైరవి కారులకు టీటీడీ బోర్డులో స్థానం కల్పించడం సిగ్గు చేటని విమర్శించారు. తీహార్ జైలు ముద్దాయిలకు టీటీడీ బోర్డులో స్థానం చరిత్రలో ఎప్పుడూ లేదన్నారు. నేరస్థులకు అడ్డాగా టీటీడీని వైసీపీ మార్చేసిందని బోండా ఉమ విమర్శించారు.. అలాగే ఇతర మతాలకు అడ్డాగా టీటీడీ మారిపోయిందని విమర్శించారు. టీటీడీ బోర్డు నియామకాలపై హిందూవుల మనోభావాలు తీవ్రంగా గాయపడ్డాయన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు అధికారంలోకి రాగానే టీటీడీని పూర్తిగా ప్రక్షాళన చేస్తామని బోండా ఉమ తెలిపారు.

## బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ

(మొదటిపేజీ తరువాయి)

లిక్కర్ స్కామ్‌లో అభియోగాలు ఎదుర్కొంటున్న శరత్‌చంద్రారెడ్డిని బోర్డు సభ్యుడిగా ఎంపిక చేశారని అచ్చెన్న విమర్శించారు. సీఎం జగన్ పెట్టిన కష్టాలు మర్చిపోకుండా కార్యకర్తలు మరింత కసితో పని చేయాలి. 'ఇసుక సత్యాగ్రహం' పేరుతో ఈ నెల 28నుంచి మూడు రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించాం. సెప్టెంబరు 1 నుంచి 45 రోజుల పాటు 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ' పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. కోటి ఇళ్లను సందర్శించేలా కార్యక్రమాన్ని రూపొందించాం. ప్రభుత్వ తప్పుడు విధానాలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లేలా సభలు నిర్వహిస్తాం. ఈ నెల 31న యువగళం పాదయాత్ర 200వ రోజుకు చేరుకుంటుంది. ఈ సందర్భంగా నిర్వహించనున్న సంఘీభావ యాత్రలో జగన్ ప్రభుత్వ బాధితులను భాగస్వామ్యం చేయాలి. 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమంలో అధినేత చంద్రబాబు 30 నియోజకవర్గాల్లో పర్యటిస్తారు. రాయలసీమ నుంచి చంద్రబాబు పర్యటన ప్రారంభమవుతుంది' అని అచ్చెన్న వెల్లడించారు.

## స్టీల్‌ప్లాంట్‌పై కేఏ పాల్ డెడ్‌లైన్..

(మొదటిపేజీ తరువాయి)



నిరాహార దీక్షకు దిగుతానని ప్రకటించారు. కేంద్రం మన రాష్ట్రానికి ఏమీచేయకుండా మొండి చేయి చూపించిందని ఆరోపించిన ఆయన.. మనం కట్టిన పన్నులను గుజారత్‌కు తరలిస్తున్నారు.. ఒక్క స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకుంటే మన రాష్ట్రానికి ఉన్న అప్పులన్నీ తీరిపోతాయన్నారు. నాకు అనుమతిస్తే 4000 కోట్ల రూపాయలు నేను సమకూర్చుతానని వెల్లడించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్.. నరేంద్ర మోడీతో కలిసి వెళ్తానంటున్నారు.. పవన్ ఎవరు ప్యాకేజిస్తే వాళ్లతో వెళ్తున్నారంటూ అనేకమంది విమర్శలు చేస్తున్నారు. కానీ, పవన్ నాతో చేయి కలిపితే నేను గెలిపిస్తానని ప్రకటించారు పాల్.. దోపిడీదార్లను తరిమికొట్టేందుకు తెలుగు వారందరూ కలిసి రావాలని పిలుపునిచ్చిన ఆయన.. నాకు అవకాశం ఇస్తే పదిలక్షల కోట్లు అప్పులు తీరుస్తాను.. పది లక్షల ఉద్యోగాలు ఇస్తాను.. 2 లక్షల మంది స్టీల్ ప్లాంట్ ఓటర్లు ఒక్క సారి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. నన్ను ఎంపీగా గెలిపిస్తే గంగవరం పోర్టును సీజ్ చేస్తాను అంటూ సంచలన ప్రకటన చేశారు.. అదానీపరం కాకుండా ఆపి తెలుగుసత్తా చూపిస్తానన్న ఆయన.. ప్రాణం పెట్టడానికి వచ్చాను.. ప్రాణం పోయేలోపు తెలుగువారి సత్తా చూపిస్తాను అన్నారు. ఒక సంవత్సరం పాటు స్టీల్ ప్లాంట్ అమ్మమని చెప్పగలరా..? లాభాల బాటపట్టిస్తాను అంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ సవాల్ చేశారు.

## ముగిసిన డేటా అనలిటిక్స్ కంప్యూటర్‌పై ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన



చంద్రగిరి. ఆగస్టు 26. మనం న్యూస్ : ఏ రంగంపేట. ఎంబియు విశ్వవిద్యాలయంలో ముగిసిన అంతర్జాతీయ డేటా అనలిటిక్స్ స్మార్ట్ కంప్యూటర్‌పై ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సు ఎంబియు వైస్ ఛాన్సలర్ ఆచార్య నాగరాజ రామారావు దాసరి ఆడిటోరియంలో మూడు రోజులు పాటు ఘనంగా నిర్వహించారు. శనివారం ఈ కార్యక్రమానికి యూకె లో బ్రూనెల్ యూనివర్సిటీ కంప్యూటర్ ప్రొఫెసర్ డాక్టర్ జార్జ్ గినియబుల్స్, ఇడిషియా నుండి డాక్టర్ డెరేజ్ యెహన్నెస్, సూరత్ కల్ ఎన్ఐటి ప్రొఫెసర్ కె చంద్రశేఖర్, పుదుచ్చేరి ఎన్ఐటి ప్రొఫెసర్ డాక్టర్ బి. సురేంద్రన్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కంప్యూటర్ ఆన్‌లైన్ వ్యాపార లావాదేవీలు సంస్థాగత అవసరాలకు అనుగుణంగా మారుతూ ఉంటాయని వివరించారు. సోషల్ నెట్ వర్క్ వెబ్ సైట్ జనాభా, వయసు లేదా లింగం వంటి నిర్దిష్ట ప్రమాణాల ప్రకారం వినియోగ దారుకు డేటాను సేకరించి సులభతరం చేస్తుందని విద్యార్థులకు విశదీకరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పార్థసారథి, రీసెర్చ్ డీన్ డాక్టర్ కె ఈశ్వర్, డాక్టర్ శ్రీనివాసులు, ఆచార్య రమణి, డాక్టర్ బషీర్, డాక్టర్ జోత్న తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్



తిరుమల, ఆగస్ట్ 26, మనం న్యూస్: శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్. తిరుమల శ్రీవారి ఆలయంకు చేరుకున్న వీరు ముందుగా ధ్వజ స్థంభానికి మొక్కి మొక్కులు చెల్లించుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయక మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలికి తీర్థప్రసాదాలు అందచేశారు.

## రేపు జగనన్న విద్యా దీవెన

- ఏప్రిల్ - జూన్ 2023 త్రైమాసిక లబ్ధిని చిత్తూరు జిల్లా నగరి నుండి లాంఛనంగా ప్రారంభించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి
- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా మంత్రులు, కలెక్టర్



చిత్తూరు/ నగరి, ఆగస్టు 26,మనం న్యూస్: ఈనెల 28న జగనన్న విద్యా దీవెన పథకాన్ని చిత్తూరు జిల్లా నగరి నుండి లాంఛనంగా రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను శనివారం డిప్యూటీ సీఎం కే.నారాయణ స్వామి, రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక మరియు యువజనాభివృద్ధి శాఖ మంత్రి ఆర్కే రోజా, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ముఖ్యమంత్రి పర్యటనల సలహాదారు మరియు ఎమ్మెల్సీ తలశీల రఘురాం, జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, ఎస్పీ వై. రిశాంత్ రెడ్డి, తదితరులు పరిశీలించారు. వీరితో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ఎం ఎల్ సి సిపాయి సుబ్రహ్మణ్యం, సత్యవేడు శాసనసభ్యులు ఆదిమూలం, డిఆర్ ఓ ఎన్. రాజశేఖర్, టిటిడి పాలకమండలి సభ్యులు పోకల అశోక్ కుమార్, రాష్ట్ర ఈడిగ కార్పొరే షన్ చైర్ పర్సన్ శాంతి, జడ్పీ సిఈఓ ప్రభాకర్ రెడ్డి, ఆర్డిఓ నగరి సుజన, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రు లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తూరు జిల్లా నగరి పర్యటన ను విజయవంతానికి జిల్లా యం త్రాంగం అన్ని చర్యలు సమర్థ వంతంగా చేయడం జరుగు తున్న దన్నారు.ఈ సందర్భంగా హెలి ప్యాడ్, బహిరంగ సభ వద్ద ఏర్పాట్లు శరవేగంగా జరుగు తున్నాయని తెలిపారు.

## రేపు సీఎం జగన్ మోహన్ రెడ్డి పర్యటన



చిత్తూరు,ఆగస్టు 26, మనం న్యూస్ :ముఖ్యమంత్రి భద్రతపై ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి, ఐపీఎస్., మరియు జిల్లా కలెక్టర్ షన్ మోహన్ సగిలి, ఐఏఎస్. ఈ నెల 28వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి జగన్న విద్యా దీవెన కార్యక్రమంలో పాల్గొన డానికి నగరి పట్టణ పర్యటనలో బాగంగా శనివారం హెలిపాడ్ మరియు సభా వేదిక వద్ద భద్రత పరమైన ముందస్తు ఏర్పాట్లపై (ఏఎస్ఎల్) ను జిల్లా ఎస్పి వై.రిశాంత్ రెడ్డి, ఐపీఎస్., జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, ఐఎఎస్ మరియు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి భద్రతా పరమైన అంశాలపై చర్చించారు. సమీక్షలో ఉన్నతాదికారులు మాట్లాడుతూ బందోబస్తు పటిష్టంగా ఉండాలని పోలీసులకు సూచనలు చేశారు. అలాగే గౌరవ సిఎం తిరుగు ప్రయాణం అయ్యే వరకూ ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా గట్టి బద్రత కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వైద్య శాఖ స్పెషలిస్ట్ డాక్టర్ల ఏర్పాటు, అంబులన్స్, సేఫ్ హౌస్, సేఫ్ హాస్పిటల్, ఫైర్ అధికారులు ఫైర్ సేఫ్టీ చర్యలు, ఫుడ్ సేఫ్టీ తదితర శాఖలు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.

# పనుల వేగవంతానికి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి

- కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 26, మనం న్యూస్: ప్రజాభివృద్ధి అవసరాల కోసం నిర్మిస్తున్న పనుల వేగవంతానికి నిరంతరం అధికారులు పర్యవేక్షించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి భవాని నగర్ ప్రాంతంలో జరుగుతున్న కాలువ నిర్మాణ పనులను, అదేవిధంగా జబ్బార్ లే అవుట్ ప్రాంతంలో విస్తరిస్తున్న మాస్టర్ ప్లాన్ రోడ్డు పనులను తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి టీటీడీ పరిపాలన భవనం దక్షిణం వైపున భవాని నగర్ ప్రాంతంలో వెళ్తున్నటువంటి పెద్ద కాలువను మరమ్మత్తులు చేయించి, కాలువను చక్కగా నిర్మించిన అనంతరం ఆ కాలువపై రహ దారి నిర్మించేలా పనులు చేపట్టినట్లు వివరించారు. 440 మీటర్ల పొడ వుతో వెళ్తున్న ఈ కాలువపై రహదారి రావడంతో అనేక ప్రాంతాల వారు రాకపోకలు సాగించుటకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేస్తూ నిర్మాణంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని, ఆదివారం, సెలవు దినాల్లో కూడా కార్మికులను నియమించి సెప్టెంబర్ చివరి నాటికల్లా ఈ పనులు పూర్తి చేసేలా చూడాలని, కాంట్రాక్టు దారులకు పనులు పూర్తి చేసేంతవరకు నిరంతరం పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులకు కమిషనర్ సూచించారు. అదేవిధంగా తిలక్ రోడ్డు నుండి జబ్బార్ లే అవుట్ వైపుగా 150 మీటర్ల పొడవుతో 40 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణ పనులను కూడా ఈ సందర్భంగా కమిషనర్ వెళ్లి పరిశీలించారు. అనంతరం సిటీ ఆపరేషన్ సెంటర్, నూతన మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలిస్తూ పనులు త్వరగా పూర్తి చేసేం దుకు ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకొని పనిచేయాలని తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత తగు సూచ నలు జారీ చేయడం జరిగింది. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈలు దేవిక, గోమతి, డిప్యూటీ సిటీ



ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

## రుక్సానా హత్య కేసును సిబిఐకి అప్పగించాలి

- ఎఫ్ఐఆర్‌లో మార్పులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్



మదనపల్లె క్రైమ్, ఆగష్టు 26, మనం న్యూస్: మదనపల్లె పట్టణంలో సంచలనం సృష్టించిన లెక్చరర్ రుక్సానా హత్య కేసును సిబిఐ కి అప్పగించాలని పలువురు డిమాండ్ చేశారు. శనివారం మదనపల్లె ప్రెస్ క్లబ్ నందు రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంగడి కృష్ణమూర్తి, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఎ ఐ ఎల్ యు) జిల్లా నాయకులు కె.సోమశేఖర్, భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కన్వీనర్ ముత్యాల మోహన్, మదనపల్లె న్యాయవాదుల సంఘం కోశాధికారి జి.ఎన్. సురేష్ బాబు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ మదనపల్లె నాయకులు పి.శ్రీరాములు, మృతురాలి రుక్సానా మామ ఖాదర్ వల్లి తదితరులు ప్రసంగించారు. ఏదైనా కేసులో ఎఫ్ఐఆర్ ఒకసారి నమోదైన తర్వాత సవరణలు చేసుకోవచ్చు కానీ ఫిర్యాదును మార్చడం చట్ట విరుద్ధమని, రుక్సానా కేసులో ఒకే ఎఫ్ఐఆర్ లో రెండు ఫిర్యాదులు, రెండు రకాల ముద్దాయిల జాబితా ఉన్నదని వివరించారు. ఎఫ్ఐఆర్ లో మొదట 15 మంది ముద్దాయిలను చేర్చిన మదనపల్లె పోలీసులు రాజకీయ ప్రలోభాలకు తలొగ్గి రెండవ సారి అదే క్రైం నంబర్ తో ఎఫ్ఐఆర్ తయారుచేసి కొంతమంది పేర్లు తీసేసి, మరికొంత మందిని అదనంగా చేర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల అనుచరులను కేసు నుండి తప్పించడం కోసమే ఒకే నంబర్ ఎఫ్ఐఆర్ ను రెండు సార్లు తయారుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఫ్ఐఆర్‌ను తారుమారు చేసి, రాజకీయ ప్రలోభాలకు తలొగ్గి ముద్దాయిల పేర్లను తొలగించడం వలన కేసు నీరుగారి పోతుందనే అభద్రత పట్టణ ప్రజల్లో నెలకొందన్నారు. దారుణమైన హత్యలో భాగస్వామ్యం ఉన్న నిందితులు శిక్ష నుండి తప్పించుకుంటే ప్రజలకు రక్షణ కరువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు రుక్సానా హత్య కేసులో తమ నిజాయితీని నిరూపించుకోవాలని, సిబిఐకి ఈ కేసును అప్పగించి నిష్పక్షపాత విచారణకు సకరించాలని డిమాండ్ చేశారు. రుక్సానా హత్య కేసును సిబిఐ విచారణ చేపట్టాలని అందుకోసం అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల నాయకులను కూడగట్టి పోరాటం చేయాలని తీర్మానం చేశారు.

## దొంగ ఓట్ల పాపం టిడిపిది కాదు..! వైసీపీదే..!

- తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నిక.. స్థానిక సంస్థల ఎన్నికలే ఇందుకు సాక్ష్యం
- టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు నరసింహా యాదవ్



తిరుపతి, ఆగస్టు 26, మనం న్యూస్ : ఇప్పటికే రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్న వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీదే దొంగ ఓట్ల పాపమని..,ఏనాడు కూడా తెలుగుదేశం ఇటువంటి నీచ సంస్కృతికి పాల్పడలేదని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ స్పష్టం చేశారు. వైసిపి నాయకుల వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దొంగ ఓట్లకు సంబంధించి.. టీడీపీపై చేసిన విమర్శలను ఆయన తిప్పి కొట్టారు. అడ్డదారుల్లో అందల మెక్కాలని వైకాపా చూస్తుందని ఆరోపించిన నరసింహ యాదవ్.., అందుకు అనుగుణంగానే రాష్ట్రంలో వైసిపి నాయకులు, ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు దొంగ ఓట్ల నమోదుకు తెరతీసారని దుయ్యబట్టారు. సామాన్యునికి రాజ్యాంగం కల్పించిన హక్కు..,ఓటు హక్కు అన్నారు. సామాన్యుని వజ్రాయుధం ఓటు అనీ.. అటువంటి విలువైన దాన్ని దొంగ ఓట్లుగా మలుచుకునేందుకు వైసిపి ఎమ్మెల్యేలు ప్రయత్నించడం అప్రజాస్వామికమన్నారు. ఈ నీచ సంస్కృతిని ప్రతి పౌరుడు ఖండించాలని నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. తిరుపతికి జరిగిన ఎంపి ఉపఎన్నికలో ఏకంగా దొంగ ఐడెంటి కార్డు సృష్టించి, తిరుపతికి సమీపంలోని పొరుగు జిల్లాల నుంచి కూడా జన సమీకరణ చేసి దొంగ ఓట్ల ఎలా వేసుకున్నారో..,రాష్ట్ర ప్రజలకు తెలి యదా? అని ధ్వజమె త్తారు.. అలాగే స్థానిక ఎన్నికల్లో వైసిపి ఎలాంటి మార్గాలను ఎంచుకొని ఓట్లను దండుకొందే..యావత్ ప్రపంచానికి తెలుసునన్నారు. అటువంటి నీచ సంప్రదాయాలకు ఎప్పుడు టిడిపి ఒడికట్టలేదని ఆయన తెలియ జేశారు. ఇవేవీ తెలీదన్నట్టు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.., నేపాన్ని తెలుగుదేశం పార్టీ పై టీటీడీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పై నెట్టడం సమంజసమేనా? అని నిలదీశారు. ఎవరు దొంగ ఓట్ల నమోదుకు శ్రీకారం చుట్టారో..?రాష్ట్ర ప్రజలకు తెలుసునని..! మరి ఇవన్నీ పెద్దిరెడ్డికి తెలియదా. .? తెలిసి కూడా.. టిడిపిపై బురద జల్లడం రాష్ట్ర మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు రామచంద్రారెడ్డికి తగునా..? అని సూటిగా ప్రశ్నించారు. జరిగిన పరిణామాలన్నింటినీ పెద్దిరెడ్డి విజ్ఞతకే తామ వదిలేస్తున్నామన్నారు. ఏది ఏమైనా దొంగ ఓట్లపై టిడిపి ఇప్పటికే అలుపెరగని పోరాటాన్ని చేస్తుందని భవిష్యత్తులో కూడా ఇదే పందాను కొనసాగించి.., దొంగ ఓట్ల నమోదుకు సంబం ధించిన అన్ని ఆధారాలను ఎన్నికల కమిషన్‌కు సమర్పిస్తామన్నారు. అలాగే న్యాయపోరాటం కూడా చేసేందుకు వెనుకాడబోమని నరసింహ యాదవ్ తేల్చి చెప్పారు.

## కరుణామయి పేదల మాతృమూర్తి మదర్ థెరిసా జయంతి వేడుకలు



మదనపల్లి, ఆగష్టు 26, మనం న్యూస్ : స్థానిక చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో పేదల పెన్నిధి కరుణామయి భారతరత్న నోబెల్ బహుమతి గ్రహీత స్వర్గీయ మదర్ తెరిసా 113 వ జయంతి వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. మదర్ తెరిసా పూర్తి పేరు ఆగ్నేష్ గొన్నా బోజక్సువు అని ఆమె తన పదేళ్ల ప్రాయంలోనే సాటి మనుషులు పట్ల దయ ప్రేమ కరుణ జాలి చూపడం చూసి అందరూ పుష్పి పుట్టగానే పరిమళిస్తుంది తను భవిష్యత్తులో గొప్ప త్యాగమూర్తి అవుతుంది అని అనేవారు తాను యుగోస్లీవియా దేశంలో 1910 వ సంవత్సరంలో ఆగస్టు 26వ తేదీన జన్మించింది. తన 17వ ఏట మటకన్య గా డార్జిలింగ్లో శిక్షణ పొంది మన భారతదేశంలో ప్రవేశించింది తాను కలకత్తాలోని మోతీజీల్ అనే మురికివాడలో అతి నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలందరిని చేరదీసి చదువు చెప్పడం మొదలుపెట్టింది వారి కొరకు కలకత్తా వీధుల్లోని బేకరీల లో దగ్గర రొట్టెలు బన్నులు యాచించి తీసుకువచ్చి పేదలకు పిల్లలకు అందరికీ పంచి పెట్టేది. మన భారతదేశంలో మొట్టమొదటిగా విదేశీయురాలైన కానీ భారతదేశంలో పౌరసత్వం మరియు భారతరత్న తీసుకున్న మొట్టమొదటి విదేశీ మహిళ భారత పౌరసత్వం తీసుకున్న త్యాగమూర్తి... ప్రపంచంలోనే అత్యద్భుతమైన అతి విలువైనటువంటి నోబెల్ శాంతి బహుమతి గ్రహీత.. ఈమెను స్పూర్తిదాయకంగా తీసుకొని నేటి యువత సమాజంలో సేవ చేయాలని ప్రార్థించే పెదవులకన్నా సేవించే చేతులు మిన్న అనే నానుడిని సార్థకం చేయాలని నేటి యువతకు పిలుపునిచ్చారు సంస్థ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ జిబిఎస్ బాబు సంస్థ ప్రధాన కార్యదర్శి జనరల్ సెక్రెటరీ కవిత రాణి మాట్లాడుతూ సమాజంలో అనేక సంస్థలు అనేక విధాలుగా పనిచేస్తున్నాయి అందులో కొంత మంది యువతకు స్ఫూర్తిదాయకంగా తర్ఫీదునిస్తుంటే కొంతమంది నిరుపేదలకు సేవలం దిస్తున్నారు మరి కొంతమంది విద్యార్థులకు విద్య అందిస్తున్నారు మరి కొంతమంది గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి నిరక్షరాస్యులకు అక్షరాస్యత కల్పిస్తున్నారు అలాగే మాతృమూర్తి మదర్ తెరిసా సమాజంలో ఉన్నటువంటి అంటూ వ్యాధులతో బాధపడుతున్న రోగులను చేరదీసి అప్పటిలోనే క్షయ,ప్లేగు,కుష్టు,మరియు హెచ్ఐవి ఎయిడ్స్‌సోకిన వారిని నిర్మహృదయ్ ను స్థాపించి చేరదీసి ఎంతోమంది అనర్థులకు అభాగ్యులకు అంటరాని వారికి సేవ చేసి మన భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా చిరస్మరానీయురాలయింది.. అందుకే ఆమెకు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అత్యున్నతమైనటువంటి నోబెల్ శాంతి బహుమతి లభించింది. ప్రతి ఒక్కరూ ఆమెను స్ఫూర్తి గా తీసుకుని ఆమె మార్గంలో ప్రయాణించి ఆమెను స్ఫూర్తిగా తీసుకొని సమాజం లో సేవ చేసి ఉన్న ఊరుకు కన్నతల్లికి మరియు మన భరతమాతకు భరత జాతికి వన్నెతెస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం సుభాషిని ,జనార్దన్ మరియు బోధ నేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## టీటీడీ ఛైర్మన్ నూతన కార్యాలయంలో పూజ



తిరుమల, ఆగస్ట్ 26, మనం న్యూస్: తిరుమలలోని పద్మావతి విశ్రాంతి గృహం సమీపంలో గల నూతన కార్యాలయంలో శనివారం నిర్వహించిన పూజా కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యాలయంలో ఆశీనులయ్యారు. ఈ సందర్భంగా వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి, సివిఎస్వో నరసింహ కిషోర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పోరాట వీరుడు గద్దర్



సోమల, ఆగస్టు 26, మనం న్యూస్: పుంగనూరు అంబేద్కర్ సర్కుల్లో ఏపీ రాష్ట్ర దళితుల సంక్షేమ సేవా సంఘం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విప్లవ పోరాట వీరుడు దళితులంటే అభిమానం కలిగి ఉద్యమాలతో పోరాటం సాగించిన వీరుడు గద్దర్ అన్నారు. మహానుభావుడు మన ముందు లేక పోయినా ఆయన ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. దళితుల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. శంకరప్ప మాట్లాడుతూ గద్దర్ ఆశయాలను గ్రామ స్థాయి లోకి తీసుకువెళ్లడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఎస్సీ ఎస్టీ మానిటర్ కమిటీ కార్యదర్శి. రాజా, ఎం కృష్ణప్ప, రాష్ట్ర సెక్రటరీ సిటీ గంగప్ప, రాష్ట్ర. ఉపాధ్యక్షులు ఏ. కుమార్, రాష్ట్ర కార్యదర్శి చెన్రాయుడు, రాష్ట్ర యూత్ అధ్యక్షులు. రాజశేఖర్, రాష్ట్ర కమిటీ. మెంబర్ లక్కుంట రామకృష్ణ, వనమల దిన్నె రమణ, లక్కుంట రామ్మూర్తి. జిల్లా కార్యదర్శి బాలాజీ, కళాకారులు. టి శ్రీనివాసులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

## 7 ఏళ్ల విద్యుత్ కనెక్షన్‌ల సమస్యకు.. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో శాశ్వత పరిష్కారం

- తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా.. లబ్దిదారులకు విద్యుత్ మీటర్లు ఎన్ఓసిల పంపిణీ



తిరుపతి రూరల్, ఆగస్టు 26, మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీలో విద్యుత్ మీటర్ల జాతర నెలకొంది. దాదాపు 7 సంవత్సరాలుగా కరెంట్ కనెక్షన్ లేకుండా చీకటి బ్రతుకులతో చితికిపోయారు. ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో వారి జీవితాల్లో వెలుగులు నింపారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత ప్రాతపదికన విద్యుత్ కనెక్షన్ కు అవకాశం కల్పించారు. శనివారం పేరూరు పంచాయతీలోని ధర్మరాజుల ఆలయం ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. లబ్ధిదారులకు మీటర్ కనెక్షన్లకు అవసరమైన ఎన్ఓసీలను తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అందజేశారు. మొదటి దశలో 365 మందికి స్వయంగా మోహిత్ రెడ్డి ఎన్ఓసీ లను అందించారు. లబ్ధిదారులు సైతం మోహిత్ రెడ్డి కి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. తుమ్మలగుంట, పేరూరు వేరు వేరు కాదు. రెండో నా సొంత పంచాయతీలే అన్నారు. డీకేటి, కాలువ పోరంబోకు స్థలాలలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టడంతో విద్యుత్ కనెక్షన్ లకు గతంలో అభ్యంతరాలు తెలిపారన్నారు. ఏళ్లుగా ప్రజలు నివాసం ఏర్పరుచుకుని ఉంటున్నారు. ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామన్నారు. ఇందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కృషి అభినందనీయమని కొనియాడారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ మీటరు మంజూరు చేయడం మా బాధ్యతగా భావిస్తున్నామన్నారు. అదనపు రుసుం ఎవరికీ చెల్లించవద్దు.అవినీతి రహితంగా మీటర్ల జారీ ప్రక్రియ జరగాలని స్పష్టం చేశారు. సీఎం మోహన్ రెడ్డి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసే అభివృద్ధి ప్రజలకు బాగా తెలుసన్నారు. ఎవరి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా ప్రభుత్వ పథకాల లబ్ది ప్రజలకు చేరుతుందన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడా జరగనంత గా అభివృద్ధి చేసి చూపుతున్నారని వివరించారు.

### 24 గంటలు విద్యుత్ కు సబ్ స్టేషన్ నిర్మాణం...

పేరూరు పరిధిలో మీటర్ల ఏర్పాటు క్రమంలో అదనపు విద్యుత్ లోడ్ పెంచేందుకు ప్రత్యేకించి సబ్ స్టేషన్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలో కార్యరూపం దాల్చనుందని వెల్లడించారు. ఇప్పటికే మీటర్లు, స్తంభాలు, విద్యుత్ లైన్ లు ఏర్పాటుకు ప్రభుత్వం రూ.12 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇకపై మీకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని ధైర్యంగా ఉండాలంటూ పేరూరు వాసులకు సూచించారు. త్వరలో ఇంటి పన్నులు కూడా ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఎన్ఓసి ల ద్వారా దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లో విద్యుత్ మీటర్ ను అందజేస్తారని తెలిపారు. పేరూరు పరిసర ప్రాంతాల్లో 24 గంటలు విద్యుత్‌ను అందించేందుకు జూ పార్కు, సి.మల్లవరం, గొల్లపల్లి, వకుళామాత ఆలయం వద్ద సబ్ స్టేషన్ ల నిర్మాణం త్వరలో పూర్తవుతుందన్నారు. ఇందుకు దాదాపు రూ.30 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. చంద్రగిరి నియో జకవర్గంలో అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేశామని విశ్వసిస్తేనే 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓటు వేసి ఆశీర్వదించాలని తుడా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రత్నమ్మ, పేరూరు సర్పంచ్ దామినేటి కేశవులు, ఉప సర్పంచ్ పరంధామ రెడ్డి, ఎంపిటిసీలు మూలం చంద్రమోహన్ రెడ్డి, నవనీతమ్మ, పార్టీ అధ్యక్షులు జానకి రామరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చెంచు మోహన్ యాదవ్, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి రెడ్డి, జాన్, మోహనాచారి, గణపతి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 5 నుండి 18 సం.ల లోపు బాల బాలికల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- క్షేత్రస్థాయిలో మండల విద్యాశాఖ అధికారులు అందరూ జి ఈ ఆర్ ఎన్‌రోల్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- జిల్లా కలెక్టర్





తిరుపతిటౌన్, ఆగస్టు 26, మనం న్యూస్ : క్షేత్రస్థాయిలో 5 నుండి 18 సం.ల లోపు బాల బాలికల వివరాలు ఆన్లైన్లో శత శాతం నమోదు చేయాలని సంబంధిత అధికారులను, జిఈఆర్ వందశాతం ఉండేలా మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టర్ సమావేశ మందిరం నందు విద్యా శాఖ వారి ఆధర్వంలో గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో సర్వే నివేదిక పై, బడి బయట పిల్లలను బడిలో చేర్పించేందుకు, విద్యార్థుల సమాచారం 100 శాతం ఆన్లైన్లో నమోదు చేయడానికి జిల్లా విద్యా శాఖ అధికారి, మండల విద్యా శాఖ అధికారులు, జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి వారితో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచే దిశగా సంబంధిత అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఇంకనూ బడిలో చేరని, నమోదు కాని విద్యార్థులను బడిలో చేర్పించేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. క్షేత్రస్థాయిలో మండల విద్యాశాఖ అధికారులు అందరూ తప్పనిసరిగా ప్రతిరోజు సచివాలయాలను పర్యటించి వెల్ఫేర్ అసిస్టెంట్లు, వాలంటీర్లను సమన్వయం చేసుకొని జిఈఆర్ 100% జరి గేలా చూడాలని తెలిపారు. జి ఈ ఆర్ సర్వే పూర్తయిన తర్వాత ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు, అందులో పదవ తరగతి పాస్ అయి, ఇంటర్మీడియట్ జాయిన్ కాని పిల్లలు, పాఠశాలలో కళాశాలలో చేరిన పిల్లల వివరాలను, వలసపోయిన విద్యార్థులను గుర్తించి వారి వివరాలను సంబంధిత పాఠశాల కళాశాల యాజమాన్యాలు 100 శాతం చైల్ ఇన్ఫో పోర్టల్ లో నమోదు చేయాలనీ అన్నారు. ప్రతి బడి ఈడు పిల్లవాడు బడిలో ఉండేలా అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. డిఎల్‌డిఓ మాట్లాడుతూ.. ప్రతి సచివాలయం పరిధిలోని వాలంటీర్లు జి ఈఆర్ సర్వే 100% పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. గతంలో సర్వే పూర్తి అయిన తర్వాత ఏమైనా పొరపాట్లు ఉంటే మళ్లీ వాలంటీర్ల యాప్‌లో రీ సర్వే చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. జిఈఆర్ ప్రక్రియను వెల్ఫేర్ అసిస్టెంట్లు బాధ్యతగా తీసుకొని పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్, డి ఎల్ డి ఓ సుశీలమ్మ, నాడు- నేడు ప్లానింగ్ కోఆర్డినేటర్, రామచంద్ర రెడ్డి, సర్వ శిక్ష అభియాన్ సి ఎం ఓ, ఏ ఎం ఓ సురేష్, శివ శంకరయ్య, ఉప విద్యాశాఖ అధికారులు ఆనంద రెడ్డి శివప్రకాష్, ఆల్టర్నేటర్ స్కూల్ కోఆర్డినేటర్ (ఎఎల్ఎస్) శ్రీధర్, మండల విద్యాశాఖ అధికారులు, సెక్టోరియల్ అధికారులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్స్, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు

- తి.తి.దే పాలక మండల సభ్యులుగా సిద్ధవటం యానాదయ్య
- జ్యోతిరావు పులే విగ్రహానికి , ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాలు
- నాయి బ్రాహ్మణులు సంఘం అధ్యక్షులు గుండ్లూరు మహేష్



తిరుపతి, ఆగస్టు 26, మనం న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయి బ్రాహ్మణులను దృష్టిలో పెట్టుకొని తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులుగా సిద్ధవటం యానాదయ్య ను నియమించినందుకు నాయి బ్రాహ్మణులు సంఘం నాయకుల తో, అధ్యక్షులు గుండ్లూరు మహేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సిద్ధవటం యానాదయ్య తిరుపతి తిరుమల దేవస్థానం పాలకిమండలి సభ్యులుగా నియమించినందుకుఆ సంఘం నాయకులు తిరుపతి బాలాజీ కాలనీనందు బీసీ నాయకుడు జ్యోతిరావు పూలే విగ్రహానికి మరియు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి తిరుపతి నగర నాయి బ్రాహ్మణులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణల అధ్యక్షుడు గుండ్లూరు మహేష్ , రవి చంద్ర , సురేష్, చలపతి పవన్ .కమల్ .నాగర్జున . ఆంజనేయులు మరియు మా నాయి బ్రాహ్మణ సోదరులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నిత్య అన్నదాన పథకానికి లక్ష రూపాయలు విరాళం



కాణిపాకం, ఆగస్టు 26, మనం న్యూస్ : శ్రీ స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానానికి విరాళం 1,00,116/- రూపాయలు, దాత – విద్యాసాగర్ , వారి కుటుంబ సభ్యులు, సంక్రాంతి పల్లి, బంగారుపాళ్యం మండలం, చిత్తూరు జిల్లా, వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన సూపర్డెంట్ రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, బాబు, తదితరులు ఉన్నారు.

## వాడి వేడిగా మండల సమావేశం




సోమల, ఆగస్టు 26, మనం న్యూస్ : సోమల మండల సర్వ సభ్య సమావేశం శనివారం ఎంపీపీ ఈశ్వరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. వాడి వేడి చర్చలతో సమావేశం ముగించారు. ప్రధానంగా విద్యాశాఖ సమీక్షలో ఇటీవల నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులను ఆహ్వానించలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం 24 అంశాలపై సమీక్షలు నిర్వహించారు. ఎంపీడీవో నాగరాజ మాట్లాడుతూ పదేపదే అధికారులకు తమ శాఖల నివేదికలను కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించినా స్పందించడం లేదని మండిపడ్డారు. ఎంపీపీ ఈశ్వరయ్య మాట్లాడుతూ అధికారులు, నాయకుల సమన్వయంతో మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ నాగేశ్వరరావు సింగిల్ విండో అధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్వరరావు వైస్ ఎంపీపీ భీష్మ, ట్రాన్స్ కో ఏఈ మహేందర్ రెడ్డి ఎంఈఓ శ్రీరాములు పంచాయతీరాజ్ శాఖ ఏఈ ఆనంద్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

## వినాయక స్వామి వారి దేవస్థానంలో ధర్మకర్తల మండలి సమావేశం



కాణిపాకం, ఆగస్టు 26, మనం న్యూస్: శ్రీ స్వామి వారి దేవస్థానం శనివారం కార్యనిర్వాహణధికారి కార్యాలయం మీటింగ్ హాల్ నందు దర్మకర్తల మండలి సమావేశం నిర్వహించడం జరిగింది, దేవస్థా నం ఛైర్మన్ శ్రీ మోహన్ రెడ్డి, మరియు కార్యనిర్వాహణాధికారి శ్రీ వెంకటేశు , అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ సమావేశం నం దు 2023 వార్షిక బ్రహ్మోత్సవాలు పనులను శరవేగంగా పనులు పూర్తిచే యాలని సూచించారు, బ్రహ్మోత్సవాలు రంగ రంగ వైభవంగా నిర్వహిం చాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా చర్యలు చేపట్టాలని సూచించారు, గత నెల ఆదాయ వేయాలను పరిశీలించారు, సెప్టెంబర్ 10వ తేదీన అద్దాలమేడ కుంభాభిషేకం నిర్వహించడానికి నిర్ణయించారు, మరియు అదే రోజు శివాలయం మరియు వరదరాజు స్వామి ఆలయాల వద్ద ప్రత్యేక హోమ గుండాలు ప్రారంభిస్తారు, ఇంకా వివిధ అభివృద్ధి కార్య క్రమాలపై చర్చించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు నరసింహుల శెట్టి, మారుతీశ్వరరావు, కాంతమ్మ, జోగి రామ సుబ్బమ్మ, ప్రతిమ, గోవర్ధన్, ఎక్స్అఫ్సియో సభ్యులు సోమశేఖర్ గురుకుల్, ఈఈ వెంకటనారాయణ, ఏఈఓ లు ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి, హరి మాధవరెడ్డి, పర్యవేక్షకులు రవి, రంగ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ వైద్యులకు పదోన్నతులు



తిరుపతి, ఆగస్టు 26, మనం న్యూస్ : శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) నందు దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న వివిధ విభాగాలలో పనిచేస్తున్న వైద్యులకు పదోన్నతులు కల్పించారు.తిరుమల తిరుపతి దేవస్థానముల ఈ వో ఎ.వి. ధర్మారెడ్డి చేతుల మీదుగా వైద్యులకు పదోన్నతుల పత్రలను అందజేశారు. ఈ సందర్భంగా ఈవో ఎ.వి. ధర్మారెడ్డి మాట్లాడుతూ స్విమ్స్ వైద్యులు దీర్ఘకాలికంగా పదోన్నతుల కోసం అభ్యర్థిస్తున్నారని, వారి అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని వారి పనితీరు, ప్రతిభను ప్రాదేశికంగా పదోన్నతలు కల్పించామని, ఈ విధంగా పదోన్నతులు పొందిన వైద్యులు తమ వృత్తి పట్ల మరింత అంకిత భావంతో పనిచేసి స్విమ్స్ ఆసుపత్రి అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. త్వరితగతిన వారికి పదోన్నతులు కల్పించి వారి సమస్యలకు పరిష్కారమయ్యే దిశగా ప్రయత్నించి, వారికి పదోన్నతుల అవకాశం కల్పించడం జరిగింది. 38 మందికి సీనియర్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్లుగా వివిధ విభాగాల వైద్యులకు పదోన్నతుల ప్రోసీడింగ్స్ను అందజేశారు. స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి సదాభార్గవి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానముల ఈవో ఆదేశాను సారం ఈ పదోన్నతుల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఎవరికి ఎటువంటి అభ్యంతరం కలగకుండా చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ పదోన్నతుల ప్రక్రియలో పూర్తిగా సహకరించిన స్విమ్స్ డీన్ డావ అల్లాడి మోహన్ కి రిజిస్ట్రార్ డావ అపర్ణ. ఆర్.బిట్లకి, మెడికల్ సూపరింటెండెంట్ డావ రామ్ కి కమిటీ సభ్యులను, వారి కార్యాలయ సిబ్బందిని అభినంది ంచారు.ఈ సందర్భంగా పదోన్నతి పొందిన వైద్యులు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్లో వున్న పదోన్నతుల సమస్యలను పరిష్కరించి మాకు ఆర్డర్స్ను అందజేసినటువంటి తిరుమల తిరుపతి దేవస్థానము ఈ.వో ఎ.వి. ధర్మారెడ్డికి, స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి సదాభార్గవికి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తు, స్విమ్స్ ఆసుపత్రి యొక్క అభివృద్ధికి మేమందరము కలిసి కట్టుగా కృషి చేస్తామని ఆనందం వ్యక్తం చేశారు.

## మొరసు నాడు ద్రావిడా బాషల అంశంపై ఉపన్యాస కార్యక్రమం



కుప్పం, ఆగస్టు 26, మనం న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయం కన్నడ విభాగం ఆచార్య జయలలిత ఆధ్వర్యంలో మొరసునాడు – ద్రావిడ భాషల యొక్క పరస్పర సంబంధం అన్న అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా ప్రముఖ రచయిత, అనువాదకులు సా. రఘునాథ విచ్చేసి ప్రసంగించారు. మొరసునాడు అంటే ఏమిటో ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్- తమిళనాడు సరిహద్దులలో ఉన్న కోలారు, కే జి ఎఫ్, చిక్కబల్లాపూర్ వంటి ప్రదేశాలను ప్రాచీన కాలం నుండి ఈ మొరసునాడు అనే పిలిచే పద్ధతిని అవలంబిస్తున్నారని అన్నారు. తెలుగులో శ్రీనాథ కవి 14వ శతాబ్దంలోనే మనసు నాడు అనే పదాన్ని వాడారని తెలిపారు. ఈ ప్రదేశాల్లో ఉన్న కన్నడ భాష తమిళ్ తెలుగు పదాలు వాక్యాలు విరివిగా వాడుతారని అన్నారు. ప్రదేశాలుగా ఉన్న ఇక్కడ తెలుగు కన్నడ తమిళ్ భాషల్లోని పదాలు వాక్యాలు చాలా సాధారణంగా వాడుతూ ఉంటారని అన్నారు. ఇలాంటి ప్రదేశాల్లోని సాహిత్యానికి కూడా చాలా విశిష్టత ఉందన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయం సైతం మొరసునాడుకు చాలా దగ్గరగా ఉందని అభిప్రాయపడ్డారు. తాను చాలా సంవత్సరాలుగా కవిగా అనువాదకుడిగా ఉన్నా కూడా తనకు మొట్టమొదటిగా ద్రావిడ విశ్వవిద్యాలయం అనువాదానికి అవకాశం ఇవ్వడంతో పాటు తన పుస్తకాలను వర్సిటీ తరపున ముద్రించడం జరిగిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. తాను ద్రావిడ విశ్వవిద్యాలయానికి ఈ విషయంలో ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఏకే వేణుగోపాల్ రెడ్డి మాట్లాడు తూ.. ద్రావిడ విశ్వవిద్యాలయం వివిధ భాషలకు సంబంధించిన పరిశోధనలకు, స్టడీస్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తూ వచ్చిందన్నారు. ఇలాంటి ఇలాంటి ఉపన్యాస కార్యక్ర మాలు ద్రావిడవర్సిటీ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డీన్ ఆచార్య బిఎస్ శివకుమార్ మాట్లాడుతూ... మొరసునాడు చాలా విశిష్టమైన లక్షణాలను పొందిందని, వీటి గురించి మరిన్ని పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఆచార్య జయలలిత మాట్లాడుతూ.. ఇలాంటి ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి చేరేందుకు ఆన్‌లైన్ ద్వారా కూడా వీక్షించేందుకు ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా యూట్యూబ్లో సైతం ప్రత్యేక ఉపన్యాసాలను పొందుపరచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎమ్మెస్ దుర్గా ప్రవీణ్, పరిశోధక విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు పీఆర్ ఓ దుర్గ ప్రవీణ్ పాల్గొన్నారు.

## వార్డు వాలంటీర్, సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం

- మునిసిపల్ చైర్మన్ సుదీర్



కుప్పం, ఆగస్టు 26, మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ లోఎంపిడిఓ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ అధ్యక్షతన మున్సిపాలిటీ వార్డు వాలంటీర్లు మరియు సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ శ్రీ భరత్ గడపగడపకు మన ప్రభుత్వం ఈనెల 30వ తేదీనుండి సెప్టెంబర్ 11 వ తేది వరకు25 వార్డుల్లో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రానికి ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ ఎన్నికల పరిశీలకులు శ్రీ నరేష్ కుమార్ రెడ్డి, మరియు ఎఎంసి చైర్మన్ విద్యా సాగర్, కార్మిక నాయకులు రంగన్న మరియు వార్డు కౌన్సిలర్లు మరియు వార్డు ఇన్చార్జిలు, సచివాలయ కన్వీనర్లు గణపతి, రాజకుమర్, విజయ్, అరవింద్, మనోహర్, నాగరాజు, మోహన్ రాం, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మునిరత్నం, ప్రభాకర్ మరియు సచివాల కన్వీనర్లు పాల్గొన్నారు.

## తెలుగు భాష విశ్వవ్యాప్తి కారకులు గిడుగు రామమూర్తి



రామచంద్రాపురం ,ఆగస్టు 26, మనం న్యూస్: తెలుగు భాషను విశ్వమంతా వ్యాప్తి చేయటానికి ముఖ్య కారకులు గిడుగు రామమూర్తి పంతులని రాష్ట్ర భాషోద్యమ సంస్థ జిల్లా అధ్యక్షులు దొడ్డా ఉమా మహేశ్వర్ అన్నారు. రామచంద్రాపురం మండలం కమ్మకండ్రిగ ఉన్నత పాఠశాలలో గిడుగు రామమూర్తి పంతులు జయంతికి పురస్కరించు కుని మూడు రోజుల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పద్య,వ్యాస రచన పోటీలు నిర్వహిం చారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తేనెలొలికే తియ్యని భాష తెలుగు అని చెప్పారు. మాతృ భాషపైన మమకారం పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయులు వాగ్దేవి మాట్లాడుతూ శ్రీ కృష్ణ దేవరాయలు దేశ భాషలందు తెలుగు లెస్స అని అన్నారని గుర్తు చేశారు. జీవనోపాధి కోసం పరభాషలో నేర్చుకున్న మాతృభాషను మరవకూడదన్నారు. ఇతర భాషలు ఎన్ని తెలిసిన మాతృభాష కన్నా గొప్ప కాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష ఉపాధ్యాయులు విశ్వనాథం, సుబ్రహ్మణ్యం, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుప్పం నర్సింగ్ కళాశాలలో ఘనంగా ఓనం సంబరాలు



కుప్పం, ఆగస్టు 26, మనం న్యూస్: కుప్పం నర్సింగ్ కళాశాలలో 26 న శనివారం ఓనం పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల వైస్ చైర్మన్ సునీల్ రాజ్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ కుప్పం నర్సింగ్ కళాశాల కేరళ విద్యార్థులు తమ సంస్కృతిని వారసత్వంగా వచ్చిన గొప్ప సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఓనం పండుగను కుప్పం నర్సింగ్ కళాశాల ఆవరణలో జరుపుకోవడం ఆనందదాయకమన్నారు ఈ ఓనం పండుగ విద్యార్థులు జీవితాలలో సంతోషం ఆనందం నింపాలని చేపట్టిన పనులలో విజయం సిద్ధించాలని శుభాకాంక్షలు తెలిపారు విద్యార్థులు కళాశాల ఆవరణలో పుష్పాలలో అల పరించిన రంగవల్లి కలవడం జరిగింది విద్యార్థులు అంద మయిన తెల్ల చీరలు ధరించి సాంప్రదాయ నృత్యాలతో ఆలరించడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జోసఫ్ విమల మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు ముఖ్యమంత్రి జిల్లాకు రాక

- జిల్లా కలెక్టర్



చిత్తూరు,ఆగస్టు 26,మనం న్యూస్ : జగనన్న విద్యా దీవెన ఏప్రిల్ –జూన్ 2023 త్రైమాసికం కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 28న చిత్తూరు జిల్లా నగరికి విచ్చేయనున్నారని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి 28న ఉ.10.15 గం.లకు నగరిలోని కీలపట్టు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుంటారని తెలిపారు. అనంతరం హెలిప్యాడ్ నుండి రోడ్డు మార్గాన సభా వేదికకు చేరుకొని ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించి లబ్ధిదారులనుద్దేశించి ప్రసంగిస్తారని, అనంతరం కంప్యూటరు బటన్ నొక్కి జగనన్న విద్యా దీవెన ఏప్రిల్ – జూన్ 2023 త్రైమాసిక లబ్ధి ని లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తారని తెలిపారు. తదుపరి మ.1.25 గం.లకు నగరి డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి బయల్దేరి రేణిగుంట విమానా శ్రయం చేరుకుంటారని కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

## శ్రీవారి దయతో సమృద్ధిగా వర్షాలు కురవాలి

- టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి



తిరుమల, ఆగస్ట్ 26, మనం న్యూస్: ప్రపంచ మానవాళి సంక్షేమం కోసం కారీరిష్టి-వరుణ జపం- పర్జన్యశాంతి హోమం నిర్వహించామని, శ్రీవారి దయతో సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రార్థించామని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. తిరుమల ధర్మగిరి వేద పాఠశాలలో ఐదు రోజుల పాటు జరిగిన యాగాలు శనివారం మహా పూర్ణాహుతితో ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఈవో ఎవి. ధర్మారెడ్డితో కలిసి టీటీడీ ఛైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ వరుణదేవుని ఆశీస్సులు కోరుతూ 32 మంది ఋత్వికులు ధర్మగిరిలో ఎంతో నిష్టగా, అత్యంత అంకిత భావంతో యాగాలు నిర్వహించారని తెలిపారు. అనంతరం ధర్మగిరి వేద పాఠశాల ప్రిన్సిపాల్ కె.ఎస్. ఎస్.అవధాని కారీరిష్టి- వరుణ జప-పర్జన్యశాంతి మంత్రాలను పఠించి అందరితో పలికించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ ప్రధానా ర్చకుల్లో ఒకరైన వేణుగోపాల దీక్షితులు, వైఖానస ఆగమసలహాదారు మోహనరంగాచార్యులు, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీదేవి, విజీఓలు బాలిరెడ్డి, గిరిధర్ రావు, ధర్మగిరి వేద పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు అందుబాటులో ఉండాలి

- ఎంపీపీ




పెనుకొండ, ఆగస్టు 26, మనంన్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు అందుబాటులో ఉండాలని ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. పెనుకొండ పట్టణంలోని మండల పరిషత్ సమావేశ భవనం నందు మండల సర్వసభ్య సమావేశం శనివారం మండల అధ్యక్షులు గీతా రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు అందుబాటులో ఉండాలని,ప్రజా సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేయవలసిన అవసరం ఉన్నదని, కావున ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసికట్టుగా పనిచేసి మండల అభివద్ధికి కషి చేయాల్సిన అవసరం ఆమె తెలియజేశారు . ప్రతి కార్యాలయల వారిగా ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివద్ధి కార్యక్రమాల గురించి సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి శివ శంకరప్ప, వైస్ ఎంపీపీ రామాంజినప్ప, డి ఈ వెంకటరమణ,సచివాలయల సిబ్బంది,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మలేరియా డెంగ్యూ జ్వరాలపై అవగాహన



నల్లచెరువు, ఆగస్టు 26, మనం న్యూస్ : నల్లచెరువు మండలం ఎర్రగుంట్ల పల్లి గ్రామంలో డాక్టర్ అయినోద్దిన్ ఆధ్వర్యంలో మలేరియా డెంగ్యూ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదిరి మలేరియా సభ్యులు అధికారులు రామాంజనేయులు, మహబూబ్బాషా గ్రామంలో, గహాలలో స్ప్రేయింగ్ కార్యక్రమం నిర్వహించారు. బహిరంగ ప్రదేశాలలో మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రతి ఇంటిలో సాయంత్రం వేళలో వేపాకు పొగ వేసుకోవాలని, దోమతెరలను రాత్రి సమయాలలో కట్టుకోవాలని తెలియజేశారు. గ్రామంలో ఏవైనా జ్వరాలు ఉన్నట్లయితే గ్రామంలోని హెల్త్ సెంటర్లో గల ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్కు వెంటనే తెలియజేయాలి కోరారు. గ్రామంలో ప్రజలకు అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నల్లచెరువు పిహెచ్సి సిహెచ్ఓ రామచంద్రారెడ్డి హెల్త్ అసిస్టెంట్ సూర్యనారాయణ రెడ్డి ఆశా కార్యకర్తలు ఉమా లక్ష్మీదేవి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రైతుకు తీవ్ర గాయాలు



మదనపల్లి క్రైమ్, ఆగష్టు 26, మనం న్యూస్: రోడ్డు ప్రమాదంలో రైతు తీవ్రంగా గాయపడ్డ సంఘటన శనివారం సాయంత్రం ములకలచెరువు మండలంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి బాధితుని కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మొలకలచెరువు మండలం దేవలచెరువు పంచాయితీ, మావిళ్ళ వారిపల్లికి చెందిన రైతు శివశంకర్ (55) సొంత పనిమీద బైకులో మొలకలచెరువుకు బయలుదేరాడు. బైకు మార్గ మధ్యంలోని రైల్వే గేటు వద్దకు వెళ్లగానే ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి 108కు సమాచారం అందించడంతో బాధితున్ని చికిత్స నిమిత్తం హుటా హుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై ములకలచెరువు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## ఎమ్మెల్యే చెవిరెడ్డి పెళ్లి కానుక పంపిణీ

- జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు చేగు ప్రశాంత్ గుప్తా



చంద్రగిరి, ఆగస్టు 26, మనం న్యూస్ : నియోజవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. కుల మతాలకు అతీతంగా పెళ్లి చేసుకుంటున్న కుటుంబాలకు పెళ్లి కానుక అందజేస్తున్నారని రాయల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు చేగు ప్రశాంత్ గుప్తా అన్నారు. శనివారం స్థానిక పాతపేట కోటకు చెందిన హరి ఆచ్చారి కుమార్తె జోష్ణవి పెరుమాళ్ళ ఆచ్చారి నూతన వధూవరులకు ఎంపీటీసీ బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి మరియు చేగు ప్రశాంత్ గుప్తా చేతుల మీదుగా చెవిరెడ్డి పెళ్లి కానుక పట్టు వస్త్రాలు, తాళిబొట్టు, నల్లపూసల దండ, కాలికి మెట్లు, గాజులు, కాటుక, పసుపు, కుంకుమ, స్వీట్ బాక్స్ ఇస్తూ, పెండ్లి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రీటింగ్ కార్డును అందించారు. ఈ కార్యక్రమంలో ఒంటి బలరామిరెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాల అభివృద్ధే ధ్యేయం

- జడ్పి సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలి
- రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కే.వి.ఉషాశ్రీచరణ్
- ఉమ్మడి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి
- జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ
- అధికారులు సమన్వయంతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ యం.గౌతమి






అనంతపురం, ఆగస్టు 26, మనంన్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల అభివద్దే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కే.వి. ఉషాశ్రీచరణ్ ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కే.వి.ఉషాశ్రీచరణ్, జిల్లా కలెక్టర్ యం.గౌతమి, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, జాయింట్ కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈవో కేతన్ గార్గ్, శ్రీసత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ టీఎస్.చేతన్, అసిస్టెంట్ కలెక్టర్ కుషాల్ జైన్, జడ్పి డిప్యూటీ సిఈఓ లలితాబాయి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కే.వి.ఉషాశ్రీచరణ్ మాట్లాడుతూ.. జడ్పి సర్వసభ్య సమావేశంలో అధికారుల దష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలన్నారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించి జిల్లా అభివద్ధికి పాటుపడాలన్నారు. ఎలాంటి ఆలస్యం లేకుండా సమస్యలకు పరిష్కారం చూపించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. నాడు-నేడు కింద అంగన్వాడీ కేంద్రాల మరమ్మతులు చేపట్టడం జరుగుతోందని, మరో దశలో ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కడెక్కడ మరుగుదొడ్లు లేవో పరిశీలన చేయాలని, ఆయా కేంద్రాల్లో ఆర్ఓ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో బాలింతలు, గర్భవతులకు టేక్ మే రేషన్ ఇస్తున్నారని, వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉమ్మడి జిల్లాలో అంగన్వాడీలకు కాంపౌండ్ వాల్స్ ఎక్కడ అవసరమవుతాయో పరిశీలన చేయాలని, ఎక్కడెక్కడ అద్దె గదుల్లో కేంద్రాలు నడుస్తున్నాయో గుర్తించి సంబంధిత సిడిపిఓల ద్వారా వాటి నిర్మాణానికి ప్రతిపాదనలు తయారుచేసి ఐసిడిఎస్ పిడికి పంపించాలని, ఈ విషయమై పరిశీలన చేసి వాటి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

### ఉమ్మడి జిల్లాను అభివద్ధి పథంలో నడిపించేందుకు కృషి

#### జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ

ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాను అభివద్ధి పథంలో నడిపించేందుకు కషి చేస్తామని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో వైద్యఆరోగ్యం, డిఆర్డిఏ, హౌసింగ్, అగ్రికల్చర్, ఐసిడిఎస్, ఇతర శాఖల పరిధిలో వివిధ సమస్యలను కూలంకుశంగా చర్చించడం జరిగిందన్నారు. సమావేశంలో మా దష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కషి చేస్తామని, ఉమ్మడి జిల్లా మరింత అభివద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉమ్మడి జిల్లాలో 15వ ఫైనాన్స్ నిధులు 20 కోట్ల రూపాయలు కేటాయించి తాగునీరు, డ్రైనేజీలు, రహదారులు, తదితర అభివద్ధి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. సభ్యులు ఆయా మండలాల్లో పలు అభివద్ధి పనులు చేపట్టాలని కోరుతున్నారని, అభివద్ధి పనులు చేపట్టేందుకు కషి చేస్తామన్నారు. ఉమ్మడి జిల్లాలో పలు ఆసుపత్రులలో డాక్టర్లు తక్కువగా ఉన్నారని ఫిర్యాదులు వస్తున్నాయని, 108లు అసలు పనిచేయడం లేదని తెలుపుతున్నారని, ఈ విషయమై క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని, నిర్లక్ష్యం వహించిన డాక్టర్లు, సిబ్బందిపై వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పలు మండలాల్లో ఇళ్ల నిర్మాణం వేగంగా జరగడంలేదని, ప్రజా ప్రతినిధులు దష్టి సారించి అధికారులకు సహకరించి ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయించాలన్నారు. ఉమ్మడి జిల్లాలో ఇళ్ల నిర్మాణంలో మరింత పురోగతి సాధించాలన్నారు. అధికారులంతా సభ్యులు లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

### అధికారులు సమన్వయంతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

#### జిల్లా కలెక్టర్ యం.గౌతమి

జిల్లా కలెక్టర్ యం.గౌతమి మాట్లాడుతూ.. ఉమ్మడి అనంత జిల్లాలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకొని కేటాయించిన లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఇంటి పట్టాలు ఇచ్చిన వారికి ఇల్లు మంజూరు చేసేలా చూడాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లో ఇంటి పట్టాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉరవకొండలో మంజూరు చేసిన ఇల్లు అన్ని మొదలు పెట్టాలని, జడ్పిటిసిలు, ఎంపీపీలు ఇళ్ల నిర్మాణంపై దష్టి సారించి వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయించాలన్నారు. ఇల్లు మంజూరైనా ఇప్పటివరకు కట్టుకోని వారికి నోటీసులు అందించి, అవసరం లేని వారికి ఇల్లు రద్దు చేస్తామని, కోర్టు కేసుల్లో ఉండి ఇల్లు కట్టుకోకపోతే అలాంటివారికి ఇల్లు మంజూరు చేసి ఇల్లు కట్టించేలా చర్యలు చేపడతామన్నారు. నిర్మాణం పూర్తయిన తర్వాత బిల్స్ అప్లోడ్ చేసిన వెంటనే పేమెంట్ రావడం జరుగుతుందని, డబ్బులు రావడం ఎక్కడా ఆగడం లేదన్నారు. ఇళ్ల నిర్మాణానికి మెటీరియల్, ఇసుక, పేమెంట్ సమస్య లేదని, అధికారులు జాయింట్గా సమావేశాలు పెట్టుకుని, సమన్వయం చేసుకొని ఇళ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలన్నారు. ప్రతి మండలంలోనూ రెండవ శుక్రవారం మండల స్థాయిలో జరిగే వ్యవసాయ సలహా మండలి సమావేశాలకు ప్రజాప్రతినిధులు హాజరుకావాలని, అక్కడ సభ్యులు చర్చించిన సమస్యలు అందజేస్తే ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు. ప్రతి నెల మూడవ శుక్రవారం జిల్లా స్థాయిలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించడం జరుగుతుందని, సభ్యులందరూ హాజరు కావాలన్నారు. ఉరవకొండ ఆసుపత్రిలో సేవలు సక్రమంగా అందించాలని, ఆసుపత్రి కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. కొనకొండ్ల పిహెచ్సిని సెప్టెంబర్ మూడవ వారానికి పూర్తి చేయిస్తామన్నారు. గుమ్మగట్ట పిహెచ్సీని తనిఖీ చేసి డాక్టర్లు లేకపోతే చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశం దష్టికి సభ్యులు తీసుకువచ్చిన సమస్యలను ఎలాంటి ఆలస్యం లేకుండా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ నాడు-నేడు కింద ప్రభుత్వం పిహెచ్సిలు, ఆస్పత్రుల్లో చేపట్టిన అభివద్ధి పనులు, వచ్చిన మార్పులు గురించి, ఏరియా ఆసుపత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది నియామకం గురించి ప్రజలకు విస్తతంగా అవగాహన కల్పించాలన్నారు. ఖరీఫ్ సీజన్లోని జూన్, జూలై నెలలో ఏ ఏ రకాల పంటలు ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు, ప్రస్తుతం ఏ రకమైన పంటలు సాగు చేయాలి అనే వివరాలను అధికారులు రైతులకు తెలియజేయాలన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో బెట్టకు తట్టుకునేందుకు రైతులు ఎలాంటి సూచనలు పాటించాలి అనేది తెలపాలని సూచించారు.

### జడ్పిటిసి, ఎంపీపీలు లేవనెత్తిన పలు సమస్యల వివరాలు

లేపాక్షి జెడ్పిటిసి మాట్లాడుతూ.. హిందూపురం ఆసుపత్రిలో గైనకాలజి సమస్య వస్తే అనంతపురం రిఫర్ చేస్తున్నారన్నారు. సమస్య పరిష్కరించాలన్నారు. ఓడి చెరువు జడ్పిటిసి మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకుందని, డాక్టర్లను నియమించాలని కోరారు. ఆత్మకూరు ఎంపీపీ మాట్లాడుతూ.. అనంతపురంలో పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో అందిస్తున్న చికిత్సలు పరిశీలన చేయాలి, అక్రమ సంపాదన అరికట్టాలని కోరారు. ఇందుకు డిఎంహెచ్వో డా.యుగంధర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి చర్యలు చేపడతామన్నారు.

### అంబులెన్స్‌లలో వెంటిలేషన్ సౌకర్యం లేదు

#### అనంతపురం రూరల్ జెడ్పిటిసి చంద్రకుమార్

అనంతపురం రూరల్ జెడ్పిటిసి మాట్లాడుతూ.. 108 అంబులెన్స్‌లలో వెంటిలేషన్ సౌకర్యం లేదు, వెంటిలేషన్ సౌకర్యం ఉండే అంబులెన్స్ను అందుబాటులో ఉంచాలన్నారు. అర్హులైన వారికి అభయహస్తం పింఛన్లు, వద్ధాప్య పింఛన్లు అందించేలా చూడాలని కోరారు. రొద్దం ఎంపీపీ మాట్లాడుతూ రొద్దంలో 20 పడకల ఆసుపత్రిని మంజూరు చేశారని, పిల్లర్లు వేసి పనులు మధ్యలో ఆపేసారని, ఆపరేషన్లు నిలిపేసారని, చర్యలు తీసుకోవాలని కోరారు. గుమ్మగట్ట జడ్పిటిసి మాట్లాడుతూ.. గుమ్మగట్టలో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టులను భర్తీ చేయాలని, అక్కడ ఆసుపత్రిలో ఏ కేసు వచ్చినా అనంతపురం, బళ్లారికి డాక్టర్లు రిఫర్ చేస్తున్నారని, డాక్టర్లు ప్రైవేటు క్లినిక్లు పెట్టుకుంటున్నారని చర్యలు తీసుకోవాలని కోరారు. పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేసిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఏ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలో వివరాలు తెలియజేయాలన్నారు. అనంతరం నార్పల జడ్పిటిసి, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు నాగరత్నమ్మ మాట్లాడుతూ.. అనర్హులకు ఇల్లు కేటాయించడం వల్ల వాళ్లు అమ్ముకుంటున్నారని, అర్హులకు ఇల్లు మంజూరు చేయాలని కోరారు. నార్పల మండల పిహెచ్సీలో స్కానింగ్ మిషన్ నిరుపయోగంగా ఉందని, చర్యలు తీసుకోవాలన్నారు. కూడేరు జడ్పిటిసి మాట్లాడుతూ రైతుల పంటలు నష్టపోతున్నారని, ఈ పరిస్థితిలో ఎలాంటి చర్యలు తీసుకోవాలి, వర్షాభావంతో ఏ పంటలు సాగు చేయాలి అనే వివరాలు రైతులకు అందించాలన్నారు. ఉరవకొండ జడ్పిటిసి మాట్లాడుతూ.. రైన్ గన్స్ కొంతమంది దగ్గరే ఉండిపోయాయని, వాటిని రికవరీ చేసి రైతులకు అందించాలన్నారు. యల్లనూరు జెడ్పిటిసి మాట్లాడుతూ.. ఎన్పీసిఐ పోర్టల్లో వివరాలు అప్డేట్ కాకపోవడంతో రైతులకు పీఎం కిసాన్ రాలేదని, అర్హులకు అందించాలన్నారు. పలువురు సభ్యులు మాట్లాడుతూ యానిమేటర్లుగా మహిళలను నియమించాలని కోరారు. ఆమడుగూరు మండలంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లను నియమించాలని కోరారు. ఇలా సభ్యులు పలు సమస్యలను సమావేశం దష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల డిఎంహెచ్వోలు డా.యుగంధర్, డా.కష్ణారెడ్డి, డిఆర్డిఏ పిడిలు నరసింహారెడ్డి, నరసయ్య, ఐసిడిఎస్ పిడీలు శ్రీదేవి, లక్ష్మీ కుమారి, వ్యవసాయ శాఖ జేడీలు ఉమామహేశ్వరమ్మ, సుబ్బారావు, హౌసింగ్ పీడీ చంద్రమౌళి రెడ్డి, ఉమ్మడి జిల్లాలకు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 18న శ్రీనివాససేతు ప్రారంభం

- టీటీడీ చైర్మన్ భూమనసేతు తుదిదశ పనులు ముమ్మరం
- మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్



తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 26, మనం న్యూస్: తిరుపతి నగరంలో చేపట్టిన ప్రతిష్టాత్మక శ్రీనివాస సేతు అన్ని పనులను పూర్తి చేసుకొని సెప్టెంబర్ 18న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబడుతుందని టీటీడీ చైర్మన్, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద జరుగుతున్న శ్రీనివాస సేతు తుది దశ పనుల్లో భాగంగా మిగిలిన మూడు గెడ్డర్లను అమర్చే ప్రకియకు టీటీడీ చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్ శనివారం పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీటీడి చైర్మెన్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా తిరుపతిలో నిర్మిస్తున్న శ్రీనివాస సేతు పనుల్లో భాగంగా మూడు దశల్లో పూర్తి చేసిన శ్రీనివాససేతును ప్రజలకి ఇప్పటికే అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, తుది దశ పనులను మరో ఇరవై రోజుల్లో పూర్తి చేసి, మొత్తం శ్రీనివాస సేతును ప్రజలకు అందిస్తామని టీటీడీ చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి స్పష్టం చేసారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ చివరగా మూడు సెగ్మెంట్లు అమర్చితే పనులు పూర్తి అవుతాయని, ఆ పనులకు నేడు పూజలు నిర్వహించి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటికే మొదటి, రెండవ, మూడవ దశ పనులు పూర్తి అవడం, వాటిపై వాహనాలను కూడా అనుమతించడం జరిగిందన్నారు. టీటీడీ భాగస్వామ్యంతో తిరుపతి స్మార్ట్ సిటీ శ్రీనివాస సేతు పనులను పూర్తి చేస్తున్నదన్నారు. శ్రీనివాససేతు చివరి దశ పనులు పూర్తి చేయడంతో తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్య చాలా వరకు తగ్గుతుందన్నారు.ఇటు నగర ప్రజలకు, అటు స్వామి దర్శనానికి వచ్చే యాత్రికులు ప్రయాణించేందుకు శ్రీనివాస సేతు ఎంతో సౌకర్యవంతంగా మారుతుందని మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, టీటీడీ ఎస్.ఈ నాగేశ్వరరావు, ఏఈకాం ప్రతినిధి బాలాజీ, ఆప్కాన్ సంస్థ ప్రతినిధి రంగస్వామి, ట్రాఫిక్ డి.ఎస్.పి నరసప్ప పాల్గొన్నారు.

## కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో అభయం

శాంతిపురం, ఆగస్టు 26, మనం న్యూస్ : శాంతిపురం మండలంలోని ఆదర్శ పాఠశాల నందు కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో అభయం (ఐదవ వార్షికోత్సవం) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా సంస్థ చైర్మన్ డా.ఎం.పవన్ కళ్యాణ్ ఉపాధ్యక్షులు డా. సి.ఉమాపతి, కార్యదర్శి డా.బి.సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కళ్యాణ్ ఫౌండేషన్ స్థాపించి నేటికి ఐదు వసం తాలు పూర్తి చేసుకొని ఆరవ వసంతంలోకి వెళ్తున్న సందర్భంగా కేజీబీవీ కుప్పం, కడపల్లిలకు కుట్టు యంత్రాలు, కోలారు జిల్లా కేజీబీవీ రామసాగ రంకు కుట్టు యంత్రం మరియు ఆదర్శ పాఠశాల గుడుపల్లి కి గ్రైండర్ వితరణ చేశారు. అలాగే ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ కళ్యాణ్ ఫౌండేషన్ సంస్థ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి బి.మునిరత్నం, పాఠశాల



ఇంచార్జి ప్రిన్సిపాల్ మురళీకృష్ణ గారు,మాజీ ప్రిన్సిపాల్ మురళీమోహన్, సంస్థ సభ్యులు సుజాత, రంజిత్,ప్రేమ,మనోహర్ రెడ్డి,సుబ్రహ్మణ్యం, చంద్రబాబు నాయక్, హరీష్,శివ,పాఠశాల చైర్మన్ మంజునాథ్ వివిధ పాటశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అబకలదొడ్డిలో ప్రారంభమైన ఉలువ విత్తనాల పంపిణీ



శాంతిపురం, ఆగష్టు 26, మనం న్యూస్: అబకలదొడ్డి పంచాయతీలోని రైతు భరోసా కేంద్రం నందు ఎంపీపీ వసుందర కోదండ రెడ్డి జిల్లా పరిషత్ సభ్యులు శ్రీనివాసులు చేతుల మీదుగా ఉలవ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించినారు.శాంతిపురం మండలంలో ఈ ఖరీఫ్ సీజన్లో భూమికి ప్రత్యామ్నాయ పంటగా ఉలవలు సాగు అనుకూల ము కనుక ప్రభుత్వం మండలంలో బీడు ఉన్న భూములు కలిగిన రైతులు పట్టా దారు పాసుబుక్కు మొబైల్ నెంబర్ల ఆధార్‌లను ఆర్బికే కేంద్రాలలో నమోదు చేసుకుని 80 శాతం రాయితీపై పంపిణీ చేయనునన్నట్లు,ఎకరాకు 10 కేజీల చొప్పున విత్తనం ఇవ్వబడు తుందని కనుక రైతులు త్వరత గతిన తమ భూమిని విత్తనం కొరకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేసుకుని విత్తనం పొందవల సిందిగా వ్యవసాయ అధికారి పేర్కొన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మండల కన్వీనర్ దండపాణి,వైస్ ఎంపీపీ పట్టాభి స్థానిక సర్పంచ్ చిన్నప్ప, కో ఆప్షన్ సభ్యులు నిసార్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమేష్, ఏంసి డైరెక్టర్ మురుగేష్, పలువురు రాష్ట్ర డైరెక్టర్లు, సర్పంచులు, నాయకులు వ్యవసాయాధికారి అప్పోజి,ఆర్బీకేల సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఆగస్టు 29న శ్రీమాన్ వేటూరి ప్రభాకరశాస్త్రి 73వ వర్ధంతి

- శ్రీమాన్ వేటూరి

తిరుపతి(టీటీడీ), ఆగస్ట్ 26, మనం న్యూస్: ప్రభాకరశాస్త్రి 73వ వర్ధంతి ఆగస్టు 29వ తేదీ తిరుపతిలోని శ్వేత భవనం ప్రాంగణంలో జరుగనుంది. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు శ్వేత భవనం ఎదుట గల ఆయన విగ్రహానికి టీటీడీ అ. దికారులు పుష్పాంజలి ఘటిస్తారు. ఆ తరువాత ఎస్వీ ప్రాచ్యకళాశాలలో శ్రీమాన్ వేటూరి ప్రభాకరశాస్త్రి సంస్మరణ సభ నిర్వహిస్తారు. మరుగున పడిన అన్నమయ్య సాహిత్యాన్ని శ్రీమాన్ వేటూరి ప్రభాకరశాస్త్రి వెలుగులోకి తెచ్చారు.

# సచివాలయం, రైతు భరోసా కేంద్రాల ఆకస్మిక తనిఖీ

- ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేయండి
- ఇంటింటి ఓటర్ల జాబితా సవరణ పక్కాగా నిర్వహించండి
- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్





నంద్యాల ప్రతినిధి, ఆగస్టు 26. మనం న్యూస్: రైతు భరోసా కేంద్రాల పరిధిలో రైతులు వేసిన ప్రతి పంటను ఈ క్రాఫ్ బుకింగ్ చేయాలని గ్రామ వ్యవసాయ సేవకులను జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. శనివారం నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామంలోని రైతు భరోసా కేంద్రం, సచివాలయ కేంద్రాలను జిల్లా కలెక్టర్



ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్ర పరిధిలో ఎంత మంది రైతులు పంట సాగు చేసుకున్నారు. ప్రధానంగా ఏఏ పంటలు వేశారనే వివరాలను విలేజ్ అసిస్టెంట్‌ను ప్రశ్నించగా ఆర్బికె పరిధిలో 250 ఎకరాలకు గాను 150 ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేసుకున్నారని కలెక్టర్ నివేదించారు. రసాయనక ఎరువులు, బయో పెస్టిసైడ్స్ తదితర ఫిర్యాదులపై కలెక్టర్ ఆరా తీశారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ గ్రామ సచివాలయాన్ని సందర్శించి హాజరు పట్టికతో పాటు స్పందనకు సంబంధించిన రిజిస్టర్‌లను కలెక్టర్ పరిశీలించారు. బడి ఈడు పిల్లల నమోదు (గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే) డేటాను పర్యవేక్షిస్తూ 54 మందికి బ్లాక్ టిక్ ఉండడానికి గల కారణాలేంటని వెల్ఫేర్ అసిస్టెంట్ ను ప్రశ్నించగా చైల్డ్ ఐడి లేని కారణంగా బ్లాక్ టిక్ ఉందని కలెక్టర్‌కు నివేదించారు. గుర్తించిన పిల్లలకు చైల్డ్ ఐడి ఎందుకు లేదని సిఆర్పి, ఎంఈఓ ను కలెక్టర్ ప్రశ్నించగా నీళ్లు నమలడంతో ఇద్దరిపై కలెక్టర్ సీరియస్ అవుతూ విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. డ్రాప్ అవుట్ పిల్లలను పాఠశాలల్లో చేర్పించడంతోపాటు వికలాంగత్వ పిల్లలను చైల్డ్ భవిత సెంటర్లలో చేర్పించాలన్న చేర్పించాలన్నారు. డ్రాప్ అవుట్స్ ను ఓపెన్ స్కూల్స్ తో పాటు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలో కూడా చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటి ఓటరు జాబితా పరిశీలనలో ఒక ఇంట్లో పది మంది ఓటర్ల కన్నా ఎక్కువ ఉన్న గహాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు.

## ప్రభుత్వం రైతు రుణ మాఫీ చేయాలి

- బీఎస్పీ పార్టీ డిమాండ్



జూపాడు బంగ్లా, ఆగస్టు 26. (మనం న్యూస్): ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని బి.ఎస్.పి పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి ఎల్ స్వాములు మండల నాయకులు రాజు శాలిబషా లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జూపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామంలోని మొక్కజొన్న పంటను పరిశీలిస్తూ స్వాములు మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సరైన వర్షాలు పడకపోవడంతో పంటలు ఎండిపోతూ రైతన్నలు అల్లాడిపోతుంటే మరొకవైపు రైతులకు అందించే విద్యుత్ కోతలతో ఇబ్బందులకు గురి చేయడంతో రైతులను ఆదుకోలేని స్థితిలో ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటని విమర్శించారు రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో వర్షాధారం పై రైతులు పంటలు సాగు చేసుకుంటే కొంతమంది రైతులు బోరు బావుల కింద సాగు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు ఒకవైపు వర్షాలు సమద్ధిగా పడకపోవడం వల్ల వర్షాధారంపై ఆధారపడిన రైతులు తీవ్రంగా నష్టపోయారని మరోవైపు వేసవి కాలాన్ని తలపించే ఎండలతో బోరు బావుల్లో నీరు ఇంకిపోవడం జరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని పంటలుఎండిపోయి రైతన్నలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని రైతులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే పంట నష్ట పరిహారం చెల్లించి రైతులకు రుణమాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేదంటే రైతులను సమీకరించి బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు ఏవులయ్య లక్ష్మన్న రాజేష్ రాజు తదితరులు పాల్గొన్నారు

## మదర్ థెరిసా సేవలు మరువలేనివి

- మాజీ రాజ్యసభ సభ్యులు టిజీ వెంకటేష్



కర్నూలు ఆగస్టు 26. మనం న్యూస్ : నోబెల్ బహుమతి గ్రహీత మదర్ తెరిసా సేవలు మరువలేనివని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. మదర్ తెరిసా 113వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, ఈ రోజు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి టీజీ వెంకటేష్ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేజేఆర్ ఎ డ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ ఆ. ద్వర్యంలో ఏర్పా టుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ. దేశానికి సేవలు చేసిన వారిని సందర్భానుసారంగా స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారత దేశంలో ఎటువంటి సౌకర్యాలులేని సమయంలో ప్రజలకు విద్య, వైద్యం అందించేందుకు మదర్ తెరిసా ఎంతగానో కషి చేసిందని అన్నారు. మదర్ తెరిసా జయంతి సందర్భంగా రక్తదాన శిబి రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడంవల్ల మదర్ తెరిసా చేసిన టువంటి సేవలు ప్రజల్లోకి వెళ్ళి, ప్రతి ఒక్కరూ ఏదో ఒక సేవచేయాలి అన్న భావన నెలకొల్పుతోందని టీజీ అన్నారు.ఈ కార్యక్రమంలో కేజే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలను నిర్వహణ అభినందనీయం

- ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కేజె రెడ్డి
- జాతీయ క్రీడోత్సవ సంబరాలు



కర్నూలు, ఆగస్టు 26. మనం న్యూస్ : జిల్లా ఒలింపిక్స్ సంఘం ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా అంతర్ పాఠశాలల హాకీ పోటీలు ప్రారంభమయ్యాయి. శనివారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన హాకీ ప్రారంభ కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కేజే.రెడ్డి పాల్గొని మాట్లాడారు.పాఠశాల విద్యార్థిని విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల దేశదారుఢ్యంతో పాటు ఆరోగ్యాన్ని పెంపొంది పెంపొందించుకోవచ్చ న్నారు. ఇలా నిర్వహణకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు. సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు, సంఘం కార్యదర్శి దాసరి సుధీర్, క్రీడా సంఘ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, గంగాధర్, నాగరత్నమయ్య, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. కేజీరెడ్డి హాకీస్టిక్ హిట్‌చేస్తూ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.

## బాక్సింగ్ పోటీలను ప్రారంభించిన మేయర్

- జాతీయ క్రీడా దినోత్సవం సంబరాలు

కర్నూలు, ఆగస్టు 26. మనం న్యూస్ : స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో శనివారం అంతర్ పాఠశాలల బాక్సింగ్ పోటీలను కర్నూలు నగర మేయర్ రామయ్య యాదవ్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. క్రీడా దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పోటీలను నిర్వహించడం అభినందనీయమని నగర మేయర్ వ్యాఖ్యానించారు. క్రీడల సాధన ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. నిర్వాహకులు ఫయాజ్ అమ్మడ్ పోటీల ఆర్గనైజర్‌గా వ్యవకరించడం అభినందనీయమన్నారు.ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నగర కార్పొరేటర్ జ్వాల శ్వేతా రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ సీఈవో రమణ, హాకీ సంఘం కార్యదర్శి సుధీర్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు, క్రీడా సంఘ ప్రతినిధులు గంగాధర్, షేక్షావలి, విజయ్ కుమార్, శ్రీనివాసులు, వికాస్ పాఠశాల కరస్పాండెంట్ ఏం బడేసహేబ్ తదితరులు పాల్గొన్నారు. అందరం బాక్సింగ్ పోటీలను మేయర్ లాంచనంగా ప్రారంభించారు.

## పశువుల యూనివర్సిటీలా మారిన ఉర్దూ యూనివర్సిటీ



కర్నూలు ఆగస్టు 26. మనం న్యూస్ : కర్నూలు శివారులో నిర్మాణంలో ఉన్న ఉర్దూ యూనివర్సిటీ పశువుల కోసం పెట్టిన యూనివ ర్సిటీలా తయారైందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జీ టిజి భరత్ అన్నారు. నగర శివారులోని ఉర్దూ యూనివర్సిటీని ఆయన పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడ యూనివర్శిటీ నిర్మాణ పనులు జరగడం లేదన్నారు. ముస్లింల కోసం కర్నూల్లో ఉర్దూ యూనివర్శిటీ ఉండాలని గతంలో తనతండ్రి టిజి వెంకటేష్ మంత్రిగా ఉన్న సమయంలో పోరాడారని. అయితే రాష్ట్ర విభజ న జరగడం. ఆ తర్వాత తనతండ్రి తెలుగుదేశం పార్టీలో ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి కర్నూలుకు ఉర్దూ యూనివర్శిటీ వచ్చేలా కషి చేశారన్నారు. 144 ఎకరాల్లో ఈ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తూ. అందుకోసం మొదటి విడత క్రింద రూ.18 కోట్లను చంద్రబాబు విడుదల చేశారన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన పాలకులు ఆ నిధులను ఏంచేశారో, ఎలా ఖర్చు పెట్టారో తెలియదన్నారు. దాదాపు నాలుగున్నర సంవత్సరాల నుండి ఈ యూనివర్శిటీని పట్టించుకున్న నాధుడే లేడన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి యూనివర్సిటీ నిర్మాణం కోసం రూ. 45 కోట్లు కేటాయిస్తూ జీ.వో విడుదల చేసినా డబ్బులు ఇంకా మంజూరు కాలేదన్నారు. రాష్ట్రం మొత్తానికి కలిపి ఒకే ఒక్క ఉర్దూ యూనివర్శిటీ ఇదని. దీని విషయంలో ముస్లీంలకు జరిగింది శూన్యమన్నారు. ముస్లీంలు కూడా ఆలోచించాలని, ప్రజలను మోసం చేస్తూ మాయమాటలు చెప్పే వారిని ఎప్పటికీ నమ్మకండన్నారు. ప్రజల బాగు కోసం పోరాడే లీడర్ ఎవరో, ఎలాంటి ప్రభుత్వం ఉండాలో నిర్ణయం తీసుకోవాలన్నారు. ముస్లీంలకు టిడిపి ప్రభుత్వంలో జరిగిన మేలు. ఇంకే ప్రభుత్వంలో జరగలేదన్నారు. ఎంతో ముఖ్యమైన ఈ యూనివర్శిటీ రాత్రి సమయంలో పశువులు నివాసం ఉండేలా తయారైందని ఇక్కడ ఉన్న స్థానికులు చెప్పడం బాధాకరమన్నారు. అంతేకాకుండా ఇప్పుడు తాత్కాలికంగా అద్దె భవనంలో నడిపిస్తున్న యూనివర్సిటీకి అద్దె చెల్లించడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అద్దె భవనాలకు నిధులు చెల్లించాలని, ఉర్దూ యూనివర్సిటీ నిర్మాణానికి నిధులు వెంటనే మంజూరు చేసి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని భరత్ కోరారు. ఇక్కడ యూనివర్సిటీ నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు మంచి వాతావరణంలో చదువుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇక గత ఎన్నికల్లో తన తండ్రి గెలిచి ఉంటే ముస్లీంలకు ఎంతో ముఖ్యమైన హజ్ హౌస్ కర్నూల్లో ఉండేదని. ఇప్పుడది కడపకు వెళ్లినా ఉపయోగంలో లేదని తెలిసిందన్నారు. ఈ విషయాలపై ముస్లీం సోదర సోదరీమణులు ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ మైనారిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మన్సూర్ ఆలీఖాన్, మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జహంగీర్ బాషా, మహిళా విభాగం పార్లమెంట్ అధ్యక్షురాలు ముంతాజ్, నేతలు ఇబ్రహీం, మెహబూబ్ బాషా, నాయీమ్, గౌస్, రజాక్, రమీజ్, జియా, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు స్థానం కల్పించిన సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

- కీలక పాత్ర వహించిన ఉపముఖ్యమంత్రి పిడికి రాజన్న దొర గారికి కతజ్ఞతలు
- స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్న టీ ఎస్ ఎఫ్ నేతలు
- గిరిజనులకు నామినేటెడ్ పదవులు ఇచ్చి సామజిక న్యాయం పాటించారు
- టీ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రప్ప




కర్నూలు ఆగస్టు 26మనం న్యూస్ : ఉపముఖ్యమంత్రిగిరిజన సంక్షేమ శాఖ మంత్రి పిడికి రాజన్న దొర కషితో టీటీడీ చరిత్రలోనే మొదటిసారిగా టీటీడీ పాలకమండలిలో గిరిజనులకు అవకాశం దక్కింది అని టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రప్ప అన్నారు, ఈ సందర్భంగా టీటీడీ పాల కమండలిలో గిరిజనులకు స్థానం కల్పించడం పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అదేవిధంగా శనివారం కర్నూలు నగరంలోని స్థానిక బిర్లా గేట్, జ్యోతిరావు పూలే విగ్రహం ఎదుట స్వీట్లు పంచి సంబరాలు చేసి అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి పిడికి రాజన్న దొర్లకు కతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీఎస్ఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చం ద్రప్ప మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి /గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పిడికి రాజన్నదొర కషితో టీటీడీ పాలకమండలి చరిత్రలోనే మొట్టమొదటి సారి గిరిజనులకు స్థానం కల్పించారని అన్నారు.ఎన్నో ఏళ్లుగా టీటీడీ పాలకమండలిలో గిరిజనులకు స్థానం కల్పించాలని గిరిజన సంఘాలు కోరుతున్నప్పటికి గత ప్రభుత్వాలు గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వకుండా మోసము చేసారన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని నామినేటెడ్ పదవుల్లో గిరిజనులకు పదవులు ఇచ్చి గిరిజనుల కు సామాజికన్యాయం చేసారన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కతజ్ఞత తెలిపారు.భవిష్యత్తు లో కూడా మరిన్ని నామినేటెడ్ పదవులు గిరిజనులకు ఇవ్వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో టీఎస్ఎఫ్ నాయకులు గౌతమ్,విద్యార్థి నాయకులు మధుకష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో రాష్ట్రస్థాయి రైతు సదస్సు జయప్రదం చేయండి



జూపాడుబంగ్లా, ఆగస్టు 26. (మనం న్యూస్): జూపాడుబంగ్లా మండలంలోని కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన కరువు పీడిత రాయలసీమ పట్ల వైసిపి,బిజెపి వైఖరిని నిరసిస్తూ రాయలసీమలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయాలని నికరజలాలు కేటాయించాలని కోరుతూ సెప్టెంబర్ 1వ తేదీన నంద్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి రైతు సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని మండ్లెం రైతులతో కలిసి సదస్సు కరపత్రాలు విడుదల చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అన్న నినాదంతో ఆగస్టు 17 నుండి ప్రారంభమైన సిపిఐ రాష్ట్ర బస్సు యాత్రలో భాగంగా రాయలసీమ నీటిపారుదల ప్రాజెక్టులపై సెప్టెంబర్ ఒకటవ తేదీన నంద్యాలలో రాష్ట్రస్థాయి సదస్సు జరుగుతున్నదని నిత్యం కరువుతో తల్లఢిల్లుతున్న రాయలసీమ ప్రాంతంలో నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. రాయలసీమ ప్రాజెక్టులు పూర్తి చేయకపోగా కేంద్రంలో ఉన్న బిజెపి రాయలసీమ రైతాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న పల్లెత్తు మాట కూడా మాట్లాడకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాయలసీమ ప్రయోజనాలను తాకట్టు పెట్టాడని వారు విమర్శించారు. రాయలసీమ రైతాంగానికి సాగునీరు లేకపోవడం వల్ల రైతులు గ్రామాలు విడిచి వ్యవసాయ కూలీలుగా మారి వలసలు పోతున్నారని చేసిన అప్పులు తీర్చలేక అధిక వడ్డీ వ్యాపారుల వేధింపులు భరించలేక అవమానంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని రాయలసీమకు పశ్చిమాన తుంగభద్ర ఉత్తరాన కష్ణమ్మ పరవలతో పారుతుంటే కళ్ళారా చూస్తూ నీటిని వినియోగించ లేని స్థితిలో ఈ ప్రాంత రైతాంగం ఉన్నారన్నారు. కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలు అనుమతులులేని అక్రమ ప్రాజెక్టులు నిర్మిస్తూ నీటిని దోచుకుంటుంటే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చూస్తూ చూడనట్లు వ్యవహరిస్తూ శ్రీశైలం నుండి రావాల్సిన నికర జలాలు కూడా ఉపయోగించే పరిస్థితి లేదన్నారు.మిగులు జలాలు అందుతాయి అన్న గ్యారెంటీ లేని పరిస్థితుల్లో ఈ పాలకులు ఉన్నారని ఈ ప్రాంత త్రాగునీటి అవసరాలకు తగ్గట్టు ప్రాజెక్టులు లేకపోవడం, రాయలసీమ ప్రజల చిరకాల ఆకాంక్ష సిద్దేశ్వరం అలుగు గుండ్రేవుల నిర్మాణానికి నోచుకోవడం లేదని వారు విమర్శించారు. రాయలసీమను కరువు శాశ్వతంగా పోవాలంటే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని కోరుతూ నిర్వహించే ఈ సదస్సులో అధిక సంఖ్యలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి సురేష్, ప్రసాదు రైతులు నాగన్న నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మదర్ థెరిసా జయంతి వేడుకలు

జూపాడుబంగ్లా, ఆగస్టు 26. (మనం న్యూస్): మండల పరిధిలోని జీవనజ్యోతి మహిళా మండలి సమైక్య నందు ఏపీఎం అంబమ్మ మదర్ తెరీసా 113 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈరోజు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ దేశానికి సేవలు చేసిన వారిని సందర్భానుసారంగా స్మరించు కోవాల్సిన అవసరము ఎంతైనా ఉందన్నారు భారతదేశంలో ఎటువంటి సౌకర్యాలులేని సమయంలో ప్రజలకు విద్య వైద్యం అందించేందుకు మదర్ తెరిసా ఎంతగానో కషి చేసిందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీఎన్ కమ్యూనిటీ కోఆర్డినేటర్లు మరియు వివోఏలు గ్రామ సంఘాల ఓబీలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి



హోళగుంద, ఆగస్టు 26, మనం న్యూస్: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మేజర్ గ్రామపంచాయతీ నందు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దష్టి సారించి చర్యలు తీసుకుంటున్నామని పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయానికి చెందిన రెండు ట్రాక్టర్ వాహనాలను పెట్టి స్వీపర్ల ద్వారా డ్రైనేజీల మురికి మరియు చెత్తను తరలించడం జరుగుతోందని అన్నారు. గ్రామ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి,పొడి చెత్తను పంచాయతీ వాహనాల్లో వేసి,తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి అని, తద్వారా ప్రజలు ముఖ్యంగా పిల్లలు మరియు వద్ధులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండొచ్చని అన్నారు.

## కుష్టురోగులకు నూతన వస్త్రాలు పంపిణీ



నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 26. మనం న్యూస్: భాను రూరల్ అండ్ అర్బన్ రిసెర్చ్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు లయన్ ధనాల రవికాంత్ బా బు ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి, సందర్భంగా ఆదర్శనగర్‌లో నివసిస్తున్న కుష్టురోగులకు నూతన వస్త్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించాము. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅ తిథిగా వై. సంధ్య రెడ్డి పాల్గొని వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మానికి ఆర్థిక సహాయం దేవరగుట్టు మాబు బాష, యం.యం. నిజాము ద్దీన్, యం. విజయకుమారి, జంగం భా రతి, వి.పద్మావతి కే. ప్రభావతి (బాపూజీ నగర్ హిందూపూర్) జి.సునీత (హిందూపూర్) దేవి (హిందూపూర్) అభినందించారు. భాను సొసైటీ వ్యవస్థాపకుడు రవి కాంత్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి సహాయం అందిస్తే ఇలాంటి సేవ కార్యక్రమాలు అనేకం చేయడానికి భాను సంస్థ ముం దు ఉంటుంది అని అన్నారు. ఈ కార్య క్రమం భాను సొసైటీ సభ్యులు ధనాల సుమ, ధనాల శ్వేత, వాసు (రెగార్డ్) దైవజనులు ప్రసంగి, జోయల్, తదితరులు పాల్గొన్నారు .

## రోడ్లపై మురికి నీరు

- అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదు



జూపాడుబంగ్లా, ఆగస్టు 26. (మనం న్యూస్): మండల పరిధిలోని పారుమంచాల గ్రామంలో ఎస్సీ కాలనీ యందు సిసి రోడ్లు ఉన్న కాలువలు లేక రోడ్లపై మురికి నీరు నిల్వచేరి మురుగుగా మారి పిల్లలకు పెద్దలకు విష జ్వరాలు వాంతులు బేదులు అవుతున్నా యని ఆ కాలనీలోనీ ఎస్సీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎంతోమంది అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదని ఆ కాలనీవాసులు వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా స్పందించి ఆ కాలనీలో మురికి నీరు నిలువ కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆరోగ్యంగా ఉండేటట్టు చూడాలని ఆ కాల నీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## గడ్డికోత మిషన్ విరాళం



మహానంది, ఆగస్టు 26, మనం న్యూస్: మహానంది పుణ్యక్షేత్రం పరిధిలో గడ్డిని తొలగించేందుకు కోత మిషన్‌ను భక్తుడు విరాళంగా అందజేసినట్లు ఈ ఓ చంద్ర శేఖర రెడ్డి తెలిపారు. శనివారం గోపవ రం గ్రామానికి చెందిన బాలవెంకట రెడ్డి కుమారుడు పవన్ కుమార్ రెడ్డి 9వేల రూపాయల విలువ చేసే గడ్డికోత మిషన్‌ను అందజేయ డం జరిగింది. ఈ సందర్భంగా దాతను వేదపండితులు శాంతారాం బాట్ వేద మంత్రోత్సరన మధ్య కండువాతో సన్మానించి స్వామివార్ల ప్రసాదాలను అందజేశారు.

## హాకీ విజేత గార్గేయపురం




కర్నూలు రూరల్, ఆగస్టు 26 మనం న్యూస్ : జాతీయ క్రీడా దినో త్సవం సందర్భంగా జరిగిన హాకీ పోటీలలో గార్గేయ పురం జట్టు విన్నర్స్ ట్రోఫీ సాధించింది. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కర్నూల్ ఔట్డోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి హాకీ టౌర్నమెంట్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గార్గేయపురం బాలికల జట్టు ఫైనల్స్‌లో మాంటిస్సోరి పాఠశాలపై 1..0 గోల్స్ తో గెలుపొంది విన్నర్స్ స్థానం సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ యం.వెంకటేశ్వర్లు,జిల్లా హాకీ సంఘము కార్యదర్శి దాసరి సుధీర్, శ్రీకాంత్ క్రీడాకారుల ను అభినందించారు.

## ప్యాపిలి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా జి.సుధాకర్ రెడ్డి



ప్యాపిలి, ఆగస్టు 26, మనం న్యూస్ : ప్యాపిలి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ గాజి సుధాకర్ రెడ్డి శనివారం భాధ్యతలు చేపట్టారు. ఈయన నందికొట్కూరు రూరల్ నుంచి ప్యాపిలికి బదిలీపై వచ్చారు ప్రస్తుతం ప్యాపిలిలో విధులు నిర్వహిస్తున్న సిఐ శ్రీరాములు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నంద్యాల విఆర్ కు వెళ్లారు. ఈ సందర్భంగా సీఐ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో సారా, మట్కా, పేకాట లాంటి అసాంఘిక కార్య కలపాలకు పాల్పడిన వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ప్యాపిలి,అలాగే మండల పరిదిలోని రాచర్ల, జలదుర్గం ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు క్షేమకరం



రుద్రవరం, ఆగస్ట్ 26, మనం న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రు ల్లో ప్రసవాలు క్షేమకరమని డాక్టర్ శ్రావణి, డాక్టర్ ప్రసాద్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ రుద్రవరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డి కొట్టాల గ్రామానికి చెందిన అనూష అనే మహిళ పురటి నొప్పులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిందన్నారు. ఆమెను అడ్మిట్ చేసుకొని డాక్టర్ ప్రసాద్, డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో ఆమెకు సాధారణ ప్రసవం అయ్యేలా వైద్యం చేయడం జరిగిందన్నారు. దీంతో బాబును క్షేమంగా ప్రసవించడం జరిగిందన్నారు. తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారన్నారు. పీహెచ్ ఎన్ వరలక్ష్మి, స్టాఫ్ నర్స్ శ్యామల, ఇబ్బంది ఉన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు మహిళల డెలివరీ సమయంలో 108 వాహనాన్ని ఉపయోగించుకోవాలన్నారు. పురటి నొప్పులు ప్రారంభమైన వెంటనే ఆసుపత్రికి తీసుకొని రావాలని డాక్టర్లు కోరారు.

## ఘనంగా శ్రీ వీరభద్రేశ్వర స్వామి ఆలయం ప్రారంభం



మంత్రాలయం, ఆగస్టు 26, మనం న్యూస్ :ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో నూతనంగా తయారు చేసిన శ్రీ వీరభద్రస్వామి శిలావిగ్రహంతో పుర ప్రవేశం చేశారు. ముందుగా గ్రామస్తులు తుంగభద్ర నది గంగాజలంతో అభిషేకం చేశారు. అనంతరం వీరభద్ర స్వామిని ప్రత్యేక వాహనంలో ఉంచి బస్టాండ్ వద్ద నుంచి రాఘవేంద్ర కూడలి మీదుగా మహిళల కళాశాలు,నందికోలు, డొల్లు, సన్నాయి మేళల మధ్య నూతనంగా నిర్మించిన శ్రీ వీరభద్రస్వామి ఆలయం వరకు ఘనంగా ఊరేగించారు. స్వామి విగ్రహాన్ని తిరుపతిలోని రేణిగుంట వినాయక నగర్ నుంచి 2.50లక్షల వ్యయంతో తయారు చేయించారు. అంతకుముందు విగ్రహాలకు గంగ, గో పూజ, నందికోలుసేవా , గణపతి పూజ, నిర్వహించారు. అనంతరం ఆలయంలో విశేష పూజలు నిర్వహించిగో పూజ చేసి గుమ్మడికాయ కొట్టి ఆలయాన్ని ప్రారంభించారు. గర్భగుడిలో పూర్ణకుంభం ఉంచి గోవును తీసుకువెళ్లి పూజలు చేశారు. అనంతరం రామలింగేశ్వర స్వామి ఆలయం ప్రకారం లో శాంతి మోలని నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున శ్రీ కరి వీరభద్ర స్వామి బసవేశ్వర స్వామి విగ్రహాలను ప్రతిష్టాపన చేసి శేష పూజలు నిర్వహిస్తారని ఆలయ పూజారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ సుజాత శంకర్, కుమారస్వామి, చంద్ర గౌడ్, వీరశైవ లింగాయతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# న్యాయం అందించేలా వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ పని చేయాలి

- రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కర్నూలు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ బి.కృష్ణ మోహన్







కర్నూలు, ఆగస్ట్ 26 మనం న్యూస్: వక్ఫ్ ఆస్తుల పరిరక్షణలో ప్రజలకు సత్వర న్యాయం అందించేలా వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ పని చేయాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మరియు కర్నూలు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ బి. కష్ణ మోహన్ పేర్కొన్నారు..శనివారం కర్నూలు నగరంలో ఏర్పాటు చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ ను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మరియు కర్నూలు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ బి. కష్ణ మోహన్ ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాస రెడ్డి, కర్నూలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఎన్.శ్రీనివాస రావు , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం వైక్ఫ్ బోర్డు ట్రి బ్యునల్ ఛైర్మన్ జి.భూపాల్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇంతియాజ్, జిల్లా కలెక్టర్ డా.జి. సజన తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, కర్నూలు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రలో చారిత్రక ప్రా ముఖ్యత కలిగిన కర్నూలులో రాష్ట్ర వైక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్‌ను ప్రారం భించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే కర్నూలులో లోకాయుక్త, హ్యూమన్ రైట్స్ కమిషన్, ఎలక్ట్రిసిటీ రెగ్యు లేటరీ కమిషన్ వంటి సంస్థలు ఏర్పాటయ్యాయని, వీటికి అదనంగా అ వసరంలో ఉన్న ప్రజలకు న్యాయం చేసేందుకు వక్ఫ్ బోర్డ్ ట్రిబ్యునల్ కూడా చేరింద న్నారు. కేసుల పరిష్కారంలో ట్రిబ్యునల్, సభ్యులకు బార్ మెంబర్స్ తగిన సహకారం అందించాలని ఆయన కోరారు.వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, సంబంధిత అంశాలలో సమర్థవంతంగా న్యాయం అందించాలన్నదే వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ అంతిమ లక్ష్యం అని, అందరి సహకారంతో ఈ లక్ష్యాన్ని సాధించాలని ఆయన పిలుపు నిచ్చారు. రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కర్నూలులో రాష్ట్ర మైనవ హక్కుల కమిషన్ కార్యాలయాన్ని, లోకాయుక్తను ఏర్పాటు చేశారని, ప్రస్తుతం రాష్ట్ర వైక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ కోర్టు ఏర్పాటు అయినందుకు జిల్లా వాసిగా సంతోషిస్తున్నానన్నారు. రాష్ట్ర విభజన జరిగిన తొమ్మిదేళ్ల తర్వాత రాష్ట్ర వైక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ కోర్టు ఏర్పాటు కావడం గొప్ప విషయం అన్నారు. న్యాయ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి వెన్నెముక అని, ఇక్కడే వివాదాలు పరిష్కరించబడతాయని, వారి నేపథ్యంతో సంబంధం లేకుండా అవసరమైన వారికి హక్కులు అందించబడతాయని పేర్కొన్నారు . కోర్టులకు మౌలిక సదుపాయాల విషయంలో గతంలో కంటే మెరుగ్గా ఉన్నామని తెలిపారు. ప్రస్తుతం టెక్నాలజీ బాగా పెరిగిందని, న్యాయవాదులు ఈ టెక్నాలజీని బాగా వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. న్యాయ సంబంధిత అన్ని అంశాల్లో బార్, బెంచ్ సమన్వయంతో పని చేయాలని సూచించారు. కర్నూలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఎన్. శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత సెక్షన్ 83(1) ప్రకారం జిఓ నంబర్ 16 జారీ చేస్తూ కర్నూలు జిలాలోరాష్ట్ర వైక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ కోర్టును ఏర్పాటు చేసి ఈరోజు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఈ ట్రిబ్యునల్‌లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వైక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ జి. భూపాల్ రెడ్డి చైర్మన్ గా వ్యవహరిస్తారని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ మెంబర్ గా నాగేశ్వర రావు, అబ్దుల్ మజీద్ వ్యవహరిస్తారని అన్నారు. వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన వివాదాలు, ప్రశ్నలు మరియు ఇతర విషయాలపై వక్ఫ్ ఆస్తుల నిర్ధారణ హక్కులు మరియు ప్రయోజనాలను సమర్థించేందుకు ట్రిబ్యునల్ కోర్టు పని చేస్తుందని, విభజన జరిగిన నాటి నుండి ఇప్పటివరకు రాష్ట్ర వైక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ కోర్టులో 213 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు.మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఏ.ఎండి. ఇంతియాజ్ మాట్లాడుతూ వక్ఫ్ అనేది ముస్లిం చట్టం ద్వారా గుర్తించబడిన మతపరమైన, పవిత్రమైన ధార్మిక ప్రయోజనాల కోసం కదిలే లేదా స్థిరాస్తి అని పేర్కొన్నారు..వక్ఫ్ ఆదాయాన్ని విద్య, అభివద్ధి, సంక్షేమం మరియు ముస్లిం చట్టం ద్వారా గుర్తించబడిన ఇతర ప్రయోజనాల కోసం ఖర్చు చేయాలని పేర్కొన్నారు..వక్ఫ్ చట్టం, 1995 నవంబర్ 22న అమలులోకి వచ్చిందని, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, స్టేట్ వక్ఫ్ సంస్థల బాధ్యతల గురించి ఆయన వివరించారు..జిల్లా కలెక్టర్ డా.జి. సజన మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర వైక్ఫ్ బోర్డ్ ట్రిబ్యునల్ జిల్లాలో ఏర్పాటు కావడం చాలా సంతోషం అని తెలిపారు. ఈ సంస్థ ద్వారా వక్ఫ్ ఆస్తుల పరిరక్షణలో పూర్తి న్యాయం జరగాలని కలెక్టర్ కోరారు..ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి/సీనియర్ సివిల్



జడ్జి సి. హెచ్. వెంకట నాగ శ్రీనివాస రావు, రాష్ట్ర వైక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ సభ్యులు హాబీజ్ డా. అబ్దుల్ మస్జిద్, డిఆర్ఓ ఎస్.వి. నాగేశ్వర రావు, ఫ్యామిలీ కోర్టు జడ్జి ప్రతిభా దేవి, జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కళ్యాణి ,జిల్లా అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలకు కూడా అతి తక్కువ ధరలో ఇంటర్నెట్ సేవలు

- అంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్ నెట్ లిమిటెడ్ ఛైర్మన్ పి.గౌతమ్ రెడ్డి



కర్నూలు, ఆగస్టు, 26, మనం బ్యూరో: రాష్ట్రంలోని మారుమూల గ్రామాలకు కూడా అతి తక్కువ ధరతో ఇంటర్నెట్ సేవలు అందజేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ పి.గౌతమ్ రెడ్డి తెలిపారు. కలెక్టరేట్లోని పశుసంవర్ధక శాఖ గోకులం సమావేశ మందిరంలో ఏపీ ఫైబర్ నెట్ విస్తరణ పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ మాట్లాడుతూ కేబుల్, ఇంటర్నెట్, టెలిఫోన్ సర్వీసులు మూడు కలిపి ఒకే బాక్స్ ద్వారా అందజేయడం భారతదేశంలో మొట్ట మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఫైబర్ నెట్ సర్వీసులను మొత్తం ఏడు రాష్ట్రాలకు అనుమతించగా అందులో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా 6లక్షల కనెక్షన్స్ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కనెక్షన్స్ ద్వారా ప్రజలకు అత్యుత్తమ క్వాలిటీతో కూడుకున్న చిత్రం (బొమ్మ) అందజేయడం జరుగుతుందన్నారు. ఇంతటి క్వాలిటీతో ప్రసారం చేస్తున్నది కనుక బాక్సులు కొంత ఎక్కువ రుసుముతో ఉంటాయని, సదరు విషయాన్ని గమనించి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా అవసరం ఉన్న ప్రజానీకానికి అందజేయడం జరుగుతుందన్నారు. అందుకు గాను పెద్ద ఎత్తున 5 నుంచి 6 కంపెనీలను ద్వారా వాటిని రూపొందించి కోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న ఎల్సిఓలు, ఎంఎస్ఓలు నేరుగా వాటిని కొనుగోలు చేసి ప్రజలకు అందజేయాలన్నారు. రాష్ట్రంలోని రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు, డిజిపి ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్లలో కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి లాభాపేక్ష లేకుండా అతి తక్కువ రుసుముతో డిటిహెచ్ కు మించిన క్వాలిటీ వస్తుందన్నారు. ఏపి ఫైబర్ నెట్ ద్వారా కేబుల్ కట్టింగ్, సిగ్నల్ డౌన్ లేకుండా చూస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్ కు సంబంధించిన ప్రధాన కార్యాలయం నాక్ (నెట్వర్క్ ఆపరేషన్ సెంటర్) విశాఖపట్నం నందు ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విధంగా తిరుపతిలో కూడా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ ఫైబర్ నెట్ నందు ఉన్న రింగుల వల్ల ఎక్కడ కట్ అయిన కూడా ఇంకొక రింగ్ ద్వారా నెట్ రావడం జరుగుతందన్నారు. ఇంటర్నెట్ కనెక్షన్ అతి తక్కువ ప్యాకేజీ తో అందించబోతున్నామన్నారు. అతి తక్కువ ఖర్చుతో ఇంటిలో టీవీ, నెట్, సెల్ ఫోన్ వీటన్నిటిని వినియోగించుకోవచ్చున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సౌకర్యాలను దష్టిలో పెట్టుకొని ఏపీ ఫైబర్ నెట్ జిల్లాలోని ప్రతి మారుమూల గ్రామంలోని ఇంటికి అందేలా ప్రభుత్వం ఈ సౌకర్యం కల్పించబోతుందన్నారు. కర్నూలు, కడప, తిరుపతి లలో ఎక్కువ కనెక్షన్లు వినియోగించుకుంటున్నారు. లోకల్ చానల్స్ కూడా అతి తక్కువ ఖర్చుతో కనెక్షన్లు ఇస్తామన్నారు. అనంతరం కలెక్టరేట్ లోని డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీ నెట్వర్క్ మేనేజర్ రవి కిషోర్, మార్కెట్ జూనియర్ నెట్వర్క్ ఇంజనీర్. శ్రీకాంత్, బిల్లింగ్ మేనేజర్ ఝూన్సీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు న్యాయం చేసిన ఎస్సై మల్లికార్జున



కర్నూలు, ఆగస్టు 26. మనం న్యూస్ : మీసాల శ్రీనివాసులు పట్టా భూమిని ఎస్సై మల్లికార్జున జొన్నగిరి ఎస్సై రామాంజనేయులు మండల సర్వేయర్ గాది లింగప్ప చుట్టుకొలతలు వేయించిబాధితుడికి భూమి అప్పగించడమైనది అని టీఎం రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామం రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 287/1ఎ విస్తీర్ణం ఐదు ఎకరముల భూమి మాదిగ మునెప్పకు 1979 సంవత్సరమున భూ పంపిణీ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం డి పట్టా మంజూరు చేసి ఆర్ఎస్ఆర్ ఓల్డ్ ఆర్ ఓఆర్ పట్టాదారు పాస్ బుక్కులు అడంగల్ వన్ బి రెవెన్యూ రికార్డుల నందు సక్రమంగా పొందుపరచడమైనది. ఈ భూమిలోని 1, ఎకరా 47 సెంట్లు భూమిని ఉలసాల ఆదినారాయణ ఆక్రమించుకొని మాదిగ మునెప్ప కుమారుడు మీసాల శ్రీనివాసులపై బొందిమడుగుల గ్రామానికి చెందిన సద్దిగంటు మునిరెడ్డి సహకారంతో ఆయనకు పత్తికొండ ఎమ్మెల్యే సహకారం ఉండడంతో బాధితుడు మీసాల శ్రీనివాసులు భూమిని ఆదినారాయణ కు సపో ర్ట్ చేస్తూ భూమిని ఆక్రమించుకోవడం కొరకు రాజకీయ ఒత్తిళ్లు తీసుకొని వచ్చి పట్టాదారుడైన మాదిగ శ్రీనివాసులు భూమిని ఆక్రమించుకోవాలని ఉద్దేశపూర్వకంగా సద్దిగంటు మునిరెడ్డి సహకారంతో ఉలసాల ఆదినారాయణ రాజకీయ ఒత్తిళ్లు తెచ్చి తుగ్గలి ఎస్సై మల్లికార్జున ద్వారా అసైన్మెంట్ పట్టా భూమికి 145 పెట్టి బాధితులను ఇబ్బంది పెట్టడం మైనది తద్వారా పట్టాదారుడైన మాదిగ శ్రీనివాసులు మా భూమికి చుట్టుకొలతలు వేసి హద్దులు చూపించండి అని తుగ్గలి తాసిల్దార్ గారికి చలానా కట్టి అర్జీ ఇవ్వగా మండల సర్వేయర్ గాది లింగప్ప గారిని పంపి చుట్టుకొల తలు వేయించారు అయితే సది గంటు మునిరెడ్డి ప్రోత్సాహంతో కొలతలు వేసిన హద్దురాలను అక్రమార్కులు తొలగించారు వారిపై తుగ్గలి పోలీస్ స్టేషన్లో 57/2023 62/2023 సద్దిగంటు ముని రెడ్డితో పాటు ఆదినారాయణపై పోలీసులు కేసునమోదు చేయడమైనది ఈ కేసుల నుండి బయట పడడం కోసం ఆదినారాయణ కుటుంబ సభ్యులు సంజమ్మ సుంకు లక్ష్మి వారికి వారే తలలు పగలగొట్టుకొని అక్రమంగా పటాదారుడు మాదిగ శ్రీనివాసులు కుటుంబ సభ్యులు పై అక్రమ కేసు 60/2023 కేసు నమోదు చేయించి ఎస్సై మల్లికార్జున ద్వారా తుగ్గలి తాసిల్దార్ గారికి 145 పెట్టమని లెటర్ పెట్టారు అయితే తాసిల్దారు ప్రభుత్వం కల్పించిన భూమికి 145 పెట్టడం వీలుపడదు 287/1ఎ విస్తీర్ణం ఐదు ఎకరంల భూమి బాధితుడికి మీసాల శ్రీనివాసులకు ప్రభుత్వం ఇచ్చిన భూమి అని తెలపడమైనది పట్టాదారుడు మా భూమిని మరల కొలవండి హద్దురాలను తొలగించారు అని మరలా మీసాల శ్రీనివాసులు తాసిల్దార్ కి అర్జీ ఇవ్వడం మైనది. స్పందించిన తాసిల్దార్ తుగ్గలి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గారికి బందోబస్తు కల్పించండి 287/1ఎ భూమి మీసాల శ్రీనివాసులకు హద్దులు చూపించాలని లెటర్ పెట్టాడు మెనూ లేదని 23. 8 2023 బందోబస్తు కల్పించలేదు. అయితే బాధితులైన మీసాల శ్రీనివాసులు ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టీ ఎం రమేష్ మాదిగ ఆధ్వర్యంలో పత్తికొండ డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి గారిని కలిసి మా భూమిని హద్దులు ఏర్పాటు చేయుటకు బందోబస్తు కల్పించాలని ఫిర్యాదు చేయగా స్పందించిన డిఎస్పి ఈ దినం జొన్నగిరి ఎస్సై రామాంజనేయులు తుగ్గలి ఎస్సై మల్లికార్జున ఏఎస్ఐ నరసప్ప పదిమంది కానిస్టేబుల్ ఆధ్వర్యంలో మండల సర్వేర్ గాది లింగప్ప, మీసాల శ్రీనివాసులు భూమికి పోలీసుల సమక్షంలో చుట్టుకొలతలు వేసి హద్దులు ఏర్పాటు చేసి భూమి అక్రమనకు పాల్పడిన ఆదినారాయణ కు ఈ భూమి మీకు సంబంధంలేదు అని తెలుపుతూ హద్దులు ఏర్పాటు చేయడమైనది. పట్టాదారుడైన హక్కుదారుడైన బాధితులకి బందోబస్తు కల్పించి మండల సర్వేయర్ గాది లింగప్ప ద్వారా భూమి చుట్టూ హద్దులు ఏర్పాటు చేసి హద్దురాలను నాటి బాధితుడికి న్యాయం చేసినపోలీస్ ఉన్నతాధికారులకు రెవెన్యూ అధికారులకు కతజ్ఞతలు తెలియజేస్తున్నాం.ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టి ఎమ్ రమేష్ మాదిగఈ కార్యక్రమంలో సచివాలయం సర్వేర్ కష్ణ నాయక్,మహిళా కానిస్టేబుల్ వీఆర్ఏ మస్తాన్ ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా కార్యదర్శి మద్దిలేటి మాదిగ ఏసోబు రాజశేఖర్ శ్రీనివాసులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపురం కొరకు విరాళం

కౌతాళం, ఆగస్టు 26 (మనం న్యూస్): కౌతాళం మండల పరిధిలోనే ఉరుకుందలో వెలసిన శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానం రాజగోపురం నిర్మాణం కొరకు ఎమ్మి గనూరు వాస్తవ్యులైన డి.సత్యనారాయణ స్వామి రూ 1,00,016/- చెల్లించి ఉన్నారు. వారికి ముఖ్య అర్చకులు జె. నాగరాజు స్వామి మరియు దేవస్థాన సిబ్బంది పూలమాలతో సత్కరించి దర్శనం జరిపించడం జరిగింది.



## ఉమాసమేత నీలకంఠేశ్వర ఆలయ భూమిపూజ : ఎమ్మెల్యే



నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 26. మనం న్యూస్: నంద్యా మండలం అయ్యలూరు గ్రామంలో ఆలయ పెద్దలు, గ్రామ ప్రజలు, దేవాదాయశాఖ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి, రాష్ట్ర మార్కెఫెడ్ చైర్మన్ పీ నాగిరెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిపీ మధుసూధన్రెడ్డిలు జీర్ణోదర పనులకు భూమిపూజ నిర్వహించారు. ముందుగా ఆలయ ఉమా సమేత నీలకంఠేశ్వర స్వామి: సాంప్రదాయాల ప్రకారం ముఖ్యఅ తిథులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో వెల సిన స్వామివార్లకు ఎమ్మెల్యేతో కలిసి ప్రత్యేక పూజలు అర్చకులు ఆలయ నిర్వహించారు. ఎమ్మెల్యే, మార్కెఫెడ్ చైర్మన్ పీవీనాగిరె డ్డి, పీపీ మధుసూధన్ రెడ్డిలు ఆలయాల జీర్ణోద్ధరణ పనులకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు, గ్రామ పెద్దలు బసవేశ్వరరెడ్డి, ముఖ్యఅతిధులను ఘనంగా సన్మానించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను వారికి అందజేసి ఆశీ ర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ.అయ్యలూరు గ్రామంలో పురాతన దేవాలయంగా ఉన్న శ్రీ నీలకంఠేశ్వరస్వామి దేవస్థానం జీర్ణోద్ధరణ పనులను చేపట్టేందుకు నేడు భూమిపూజ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. గతంలోనే ఈ దేవాలయం జీర్ణోద్ధరణ పనులు చేపట్టవలసి ఉండని అయితే కోర్టులకు వెళ్లడంతో నిలిపోయాయన్నారు. అన్ని అ డ్డంకులు తొలగిపోయాయని, ప్రభుత్వం దేవాదాయశాఖ సీజీఎఫ్ ద్వారా 75లక్షల నిధులు కేటాయించడం. జరిగిందన్నారు. నిర్మాణ పనులు త్వరలో పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తీ సుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వైఎ స్సార్సీపీ నాయకుడు బసవేశ్వరెడ్డి మాట్లాడుతూ. పురాతన దేవా లయం. గత ఎన్నో సంవత్సరాల నుండి శిథిలావస్థలో ఉండేదని, దేవాలయం జీర్ణోద్ధర పనులు చేపట్టేందుకు ముందుకు వస్తే పలుకారణాల వల్ల చేపట్టలేక పోయామని, నేడు స్వామివారి కపవల్ల అన్ని అడ్డంకులు తొలగి నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా జీర్ణోద్ధరణ పనులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. త్వర లో నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు. మంజూరు చేసేందుకు కషిచేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి, ఎమ్మెల్యే శిల్పారవిచం ద్రకిషోర్రెడ్డికి, ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డికి గ్రామప్రజల తరుపు న ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మాధనరెడ్డి, దేవాదాయశాఖ అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రేపు జిల్లా పరిషత్ మీటింగ్ హాల్‌లో 'స్పందన'

- మండల, డివిజన్,మునిసిపల్ కార్యాలయాల్లో స్పందన.. ప్రజల నుండి వినతుల స్వీకరణ
- జిల్లా కలెక్టర్ డా జి.సృజన

కర్నూలు, ఆగస్టు 26. మనం న్యూస్: ఈనెల 28 న కర్నూలు జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో ''స్పందన'' కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా స్పందన కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## చెల్లి పెళ్లిలో కన్నీరు పెట్టుకున్న స్టార్ క్రికెటర్..

### వీడియో వైరల్

చిన్నప్పటి నుంచి మన కళ్ల ముందే ఉన్న అక్కగాని, చెల్లిగాని పెళ్లి చేసుకుని అత్తారింటికి వెళ్తుంటే సోదరులు తీవ్ర భావోద్వేగానికి గురవుతారు. కన్నీరు పెట్టుకుంటూ మా సోదరిని కష్టపెట్టకుండా బాగా చూసుకోవాలని బావగారిని కోరతారు. సెలబ్రెటీల ఇళ్లలో ఇలా జరగడం చాలా అరుదు. కానీ, శ్రీలంక ఆల్రౌండర్, స్టార్ క్రికెటర్ వానిందు హసరంగ తన చెల్లి పెళ్లి అప్పగింతల సమయంలో చాలా ఎమోషనల్ అయ్యాడు. చెల్లితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ కన్నీరు పెట్టుకున్నాడు. హసరంగ చెల్లి కూడా భోరున విలపించింది. చెల్లిని జాగ్రత్తగా చూసుకోమని చెబుతూ హసరంగ తన బావపై మీద పడి ఏడ్చాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్గా మారింది. ఐపీఎల్లో హసరంగ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఆగస్టు 30 నుంచి శ్రీలంక, పాకిస్థాన్ వేదికగా జరిగే ఆసియా కప్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం అతడు తొడ కండరాల నొప్పితో బాధపడుతున్నాడు. దీంతో గ్రూప్ దశ మ్యాచ్లకు అందుబాటులో ఉండకపోవచ్చని శ్రీలంక జట్టు యాజమాన్యం భావిస్తోంది. ఒకవేళ హసరంగ కోలుకోకపోతే శ్రీలంకకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లే.




## ఆసియాకప్ ఆరంభానికి ముందు కరోనా ముప్పు..?

క్రికెట్ ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న ఆసియా కప్ ఆగస్ట్ 30 నుంచి ఆరంభం కానుంది. హైబ్రిడ్ మోడల్ లో జరుగనున్న ఈ మెగా ఈవెంట్ కి పాకిస్థాన్, శ్రీలంకలు ఆతిథ్యం ఇస్తున్నాయి. మరో నాలుగు రోజుల్లో ఈ టోర్నమెంట్ స్టార్ట్ కానుంది. కానీ, ఇప్పుడు కరోనా టెన్షన్ నెలకొంది. శ్రీలంకకు చెందిన ఇద్దరు కీ ప్లేయర్స్ కొవిడ్ బారిన పడ్డారు. దీంతో వారిద్దరిని ఐసోలేషన్ లోకి పంపించారు. ఆగస్టు 31న శ్రీలంక జట్టు బంగ్లాదేశ్తో పోటీ పడనుంది. ఈ మ్యాచ్ టైంకి కోలుకుని నెగెటివ్ వస్తే.. వాళ్లు బరిలోకి దిగనున్నారు. ఆ ఇద్దరు ప్లేయర్స్ ఎవరో కాదు.. అవిష్క ఫెర్నాండో, ఓపెనింగ్ బ్యాటర్ కుశాల్ పెరెరాలు. ఈ ప్లేయర్స్ ప్రస్తుతం శ్రీలంక వన్డే జట్టులో కీలకంగా ఉన్నారు. ఇటీవల నిర్వహించిన లంక ప్రీమియర్ లీగ్ ముగిసే టైంలో వీరు కరోనా బారిన పడినట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. ఈ విషయం తెలిసిన క్రికెట్ ఫ్యాన్స్ కంగారు పడుతున్నారు. ఆసియా కప్లో పాల్గొనే ప్లేయర్స్ కు కరోనా సోకకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు లంక బోర్డును కోరుతున్నారు.అయితే, ఆసియా కప్లో టీమిండియా ఆడే మ్యాచ్ లన్నీ శ్రీలంక వేదికగా జరుగనున్నాయి. ఇక, ఈ టోర్నీ ముగిసిన తరువాత భారత జట్టు ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ ఆడనుంది. ఆ తరువాత వన్డే వరల్ కప్ బరిలోకి దిగుతుంది. ఇప్పటికే భారత జట్టు ప్లేయర్లు గాయాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు కీలక ఆటగాళ్లు కరోనా బారిన పడి కీలక మ్యాచ్ లకు దూరమైతే.. జట్టు ఆటతీరుపై ప్రభావం చూపుతుంది. గతంలో మాదిరిగా ప్రస్తుతం కరోనా తీవ్రత అంత అధికంగా లేదు. అయినప్పటికీ పాజిటివ్గా నిర్ధారణ అయితే మాత్రం ఐసోలేషన్లో ఉండాల్సిందే. బయోబబుల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం అయితే లేదు గానీ ఖచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాల్సిందేనని వైద్యారోగ్య నిపుణులు చెబుతున్నారు. గ్రౌండ్లు, పెవిలియన్ దగ్గర శానిటైజేషన్ చేయాల్సి అవసరం ఉందని తెలిపారు. ఈ మెగా టోర్నీలో శ్రీలంక ఆగస్ట్ 31న తమ తొలి మ్యాచ్ను బంగ్లాదేశ్తో ఆడనుంది. పల్లెకెలెలో ఈ మ్యాచ్ జరుగనుంది. మరోవైపు ఇదే టోర్నీలో భారత్-పాక్ మ్యాచ్ సెప్టెంబర్ 2న జరగనుంది. ఈ మ్యాచ్ కూడా పల్లెకెలె గ్రౌండే ఆతిథ్యమివ్వనుంది. అనంతరం సెప్టెంబర్ 4 భారత్.. నేపాల్తో మ్యాచ్ ఆడనుంది. భారత్, శ్రీలంకలు వేర్వేరు గ్రూప్లో ఉండటంతో స్టేజీ-1లో తలపడే ఛాన్స్ లేదు. సెప్టెంబర్ 17న జరిగే ఫైనల్తో ఆసియాకప్ క్లోజ్ అవుతుంది. అనంతరం అక్టోబర్, నవంబర్ నెలల్లో వన్డే వరల్డ్కప్ స్టార్ట్ కానుంది.

## ఆటగాళ్ల ఫిట్‌నెస్‌పై సందేహాలుంటే ప్రపంచకప్‌కు ఎంపిక చేయొద్దు: కపిల్ దేవ్



ఆగస్టు 30 నుంచి ప్రారంభంకానున్న ఆసియా కప్నకు టీమ్ఇండియా జట్టును ఇటీవల ప్రకటించారు. గాయాల కారణంగా కొన్ని నెలల నుంచి ఆటకు దూరంగా ఉన్న కేఎల్ రాహుల్ , శ్రేయస్ అయ్యర్లు ఆసియా కప్ జట్టులో చోటు దక్కించుకున్నారు. అయ్యర్ పూర్తిస్థాయిలో కోలుకున్నప్పటికీ.. కేఎల్ రాహుల్ ఇంకా మోకాలి నొప్పితో బాధపడుతున్నాడని చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ పేర్కొన్నాడు. ఆసియా కప్లో అతడు మొదటి రెండు మ్యాచ్లో ఆడే అవకాశాలు తక్కువేనని చెప్పాడు. ఈ అంశంపై భారత మాజీ కెప్టెన్ కపిల్దేవ్ మాట్లాడాడు. ఆసియా కప్నకు శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ ఎంపిక సరైందే అని, ప్రపంచకప్‌నకు ముందు ప్రతి ఆటగాడి ఫిట్నెస్ను పరీక్షించా లన్నాడు. ప్లేయర్స్ ఫిట్నెస్ను తెలుసు కోవడానికి ఆసియా కప్ సరైన వేదిక అని పేర్కొన్నాడు. ఆటగాడి ఫిట్నెస్పై ఏవైనా సందేహాలు ఉంటే అతడిని ప్రపంచకప్నకు ఎంపిక చేయవద్దని కపిల్దేవ్ సూచించాడు. ''ప్రతి ఆటగాడిని టెస్ట్ చేయాలి. మరికొన్ని రోజుల్లో ప్రపంచ కప్ ప్రారంభంకానుంది. ఇప్పటికీ మీరు ఆటగాళ్లకు అవకాశం ఇవ్వరా?వారు ప్రపంచ కప్నకు వెళ్లి గాయపడితే జట్టు మొత్తం ఇబ్బంది పడుతుంది. ఆసియా కప్లో ఆటగాళ్లకు అవకాశం ఇస్తే కాస్త లయను అందు కుంటారు. దురదృష్టవశాత్తు ప్రపంచ కప్ సమయంలో ఆటగాళ్లు మళ్లీ గాయపడితే.. జట్టులో చోటు దక్కని ఆటగాళ్లకు అన్యాయం జరుగుతుంది. గాయపడి తిరిగి జట్టులోకి వచ్చిన ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలి. వారు ఫిట్గా ఉంటే ప్రపంచకప్లో ఆడొచ్చు. మన దేశంలో ప్రతిభకు కొదవలేదు. గాయపడిన ఆటగాళ్లు ఫిట్గా లేకుంటే వెంటనే ప్రపంచ కప్ జట్టులో మార్పులు చేసే అవకాశం ఉంటుంది. ప్రపంచ కప్ కోసం జట్టును రూపొంది ంచడానికి ఆసియా కప్ రూపంలో అద్భుతమైన అవకాశం దొరికింది. తిరిగి జట్టులోకి వచ్చిన ఆటగాళ్లు రాణించాలని కోరుకుంటున్నా. వారి ఫిట్నెస్పై ఏవైనా సందేహాలుంటే పక్కన పెట్టేయండి. ఆసియా కప్లో మీరు వారికి అవకాశం ఇవ్వకపోతే అది ఆటగాళ్లకే కాకుండా సెలెక్టర్లకు అన్యాయం చేసినట్లవుతుంది. ప్రపంచకప్నకు భారత్ ఆతిథ్యమివ్వనుంది. మనం బెస్ట్, ఫిట్టెస్ట్ టీమ్ను ఎంచుకోవాలి'' అని కపిల్దేవ్ సూచించాడు.

## వరల్డ్ కప్ జట్టు ప్రకటించిన మాజీ సెలెక్టర్ ఎమ్మెస్కే

### '3 డీ' ప్లేయర్ ఎక్కడ అంటూ ట్రోలింగ్



భారత్ వేదికగా మరో 40 రోజుల్లో వన్డే ప్రపంచ కప్ ప్రారంభంకానుంది. ప్రస్తుతం ఆసియా కప్పై దృష్టిపెట్టిన టీమ్ఇండియా యాజమాన్యం..వరల్ కప్ కోసం జట్టును సెప్టెంబర్ 4 లోగా ప్రకటించే అవకాశం ఉంది. కొంతమంది భారత మాజీలు ఆలోగా తమ అంచనాలతో కూడిన జట్టును ప్రకటిస్తున్నారు. మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ, మాజీ కోచ్ సంజయ్ బంగర్ ఇప్పటికే తమ అంచనా జట్టును వెల్లడించారు. భారత మాజీ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ ప్రపంచ కప్ కోసం తన జట్టును ప్రకటించారు. అయితే, ఎమ్మెస్కే ప్రస్సా నెట్టింట ట్రోలింగ్ జరుగుతోంది. దీనికి కారణం '3 డీ' ప్లేయర్ ట్యాగ్.2019 ప్రపంచకప్ సమయంలో ఎమ్మెస్కే ప్రసాద్ టీమ్ఇండియా చీఫ్ సెలెక్టర్గా ఉన్న విషయం తెలిసిందే. అప్పుడు ఆల్రౌండర్ విజయ్ శంకర్ని ఎమ్మెస్కే ప్రసాద్ '3 డీ' ప్లేయర్గా అభివర్ణించి ప్రపంచకప్ జట్టులోకి తీసుకున్నారు. అంబటి రాయుడిని మాత్రం సెలెక్టర్లు జట్టుకు ఎంపిక చేయలేదు. దీంతో రాయుడు బహిరంగంగానే సెలెక్టర్లపై విమర్శలు గుప్పించాడు.

## ఐదు సినిమాలతో రానున్న శ్రీలీల



యువ నటి శ్రీలీల ప్రస్తుతం టాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మంచి అవకాశాలతో కొనసాగుతున్నారు. తొలిసారిగా సీనియర్ యాక్టర్ శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా గౌరి రోణంకి తెరకెక్కించిన పెళ్ళిసందడి మూవీతో టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చారు శ్రీలీల. ఆ సినిమా మంచి విజయం అందుకోవడంతో పాటు అందులో తన ఆకట్టుకునే అందం, అభినయంతో అందరినీ అలరించారు శ్రీలీల. ఇక ప్రస్తుతం ఆమె చేతిలో పలు చిన్న సినిమాలతో పాటు బడా సినిమాలు కూడా ఉన్నాయి.అయితే మ్యాటర్ ఏమిటంటే, రానున్న ఐదు నెలల్లో వరుసగా ప్రతినెలా తన సినిమాలతో ఆడియన్స్ ముందుకి రానున్నారు శ్రీలీల. ముందుగా రామ్ హీరోగా బోయపాటి శ్రీను తీస్తున్న స్కంద మూవీ సెప్టెంబర్ 15న విడుదల కానుంది. బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న భగవంత్ కేసరిలో శ్రీలీల కీలక పాత్ర చేస్తున్నారు. ఆ మూవీ దసరా కానుకగా అక్టోబర్ 19న విడుదల కానుంది. మెగా యువ నటుడు పంజా వైష్ణవ్ తేజ్ హీరోగా తెరకెక్కుతున్న ఆదికేశవలో కూడా హీరోయిన్ గా నటిస్తున్నారు శ్రీలీల. ఈ మూవీ నవంబర్ 10న విడుదల కానుంది. ఇక నితిన్ హీరోగా వక్కంతం వంశీ తెరకెక్కిస్తున్న మూవీ ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్.ఈ మూవీలో కూడా ఆమె హీరోయిన్ గా నటిస్తుండగా దీనిని డిసెంబర్ 23న క్రిస్మస్ కానుకగా విడుదల చేయనున్నారు. వీటితో పాటు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న గుంటూరు కారంలో మెయిన్ హీరోయిన్ గా నటిస్తున్నారు శ్రీలీల. ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానుంది.



## గ్లామర్ హద్దులు చెరిపేసిన షాలిని పాండే..

స్పైసి లుక్‌తో అదరగొట్టిందిగా.. షాలిని పాండే ఈ భామ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. రౌడీ హీరో విజయ్ దేవరకొండ సరనన 'అర్జున్ రెడ్డి'లో షాలినీ పాండే నటించిన సంగతి తెలిసిందే.ఈ చిత్రం విడుదలై ఇప్పటికే ఆరేళ్లు గడిచింది. ఈ సినిమా తర్వాత షాలినీ తెలుగు, తమిళం, హిందీ లో మంచి ఆఫర్లు దక్కించుకుంది.మొదటి చిత్రంతోనే షాలినీ పాండే ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఇమేజ్ ను సొంతం చేసుకుంది. ఓవైపు ట్రెడిషనల్‌గా కనిపిస్తూనే మరోవైపు బోల్డ్ పెర్ఫామెన్స్‌తో కూడా ఈ భామ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. 'అర్జున్ రెడ్డి' తో ఈ భామ బాగా పాపులర్ అయింది.కానీ ఆ తర్వాత విడుదలైన సినిమాలు మాత్రం ఆశించిన విజయం అందించలేకపోయాయి. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ కెరీర్ స్లోగా సాగుతుంది. ఈ భామ ప్రస్తుతం హిందీలో ఒక సినిమాలో నటిస్తోంది. గతేడాది హిందీ చిత్రం 'జయేష్ బాయ్ జోర్దార్' తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక తెలుగు లో 'నిశ్శబ్దం' సినిమాతో చివరిగా కనిపించింది. సినిమాల పరంగా తన కెరీర్ ఎలా వున్నా కానీ ఈ భామసోషల్ మీడియాలో మాత్రం రచ్చ రచ్చ చేస్తోంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ తన హాట్ ఫొటోస్‌తో అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. వరుస పోస్టులు పెడుతూ ఫ్యాన్స్‌ని ఫిదా చేస్తోంది. మరోవైపు బోల్డ్‌గా ఫొటోషూట్లు చేస్తూ మతి పోగొడుతుంది. ఇక తాజాగా మరోసారి ఇంటర్నెట్‌లో అలజడి సృష్టించింది.. తాజాగా బ్రా లేకుండా బోల్డ్‌గా ఫొటోలకు ఫోజులిచ్చి రెచ్చగొట్టింది.

## అల్లు అర్జున్‌ని అభినందించిన మెగాస్టార్ దంపతులు



టాలీవుడ్ స్టార్ యాక్టర్స్‌లో ఒకరైన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇటీవల సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప ది రైజ్ మూవీ ద్వారా ఆడియన్స్ ముందుకి వచ్చారు. మైత్రి మూవీ మేకర్స్ వారు నిర్మించిన ఈ మూవీలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటించగా దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించారు. ఇక ఈ మూవీలో టైటిల్ రోల్ పోషించి అత్యద్భుత పెర్ఫార్మన్స్ కనబరిచిన అల్లు అర్జున్‌కి అందరి నుండి మంచి పేరు లభించింది. ఇక తాజాగా ప్రకటించిన 69వ నేషనల్ అవార్డుల్లో భాగంగా అల్లు అర్జున్ కి బెస్ట్ యాక్టర్ అవార్డు లభించిన విషయం తెలిసిందే.కాగా అల్లు అర్జున్ పై ఇప్పటికే పలువురు ప్రేక్షకాభిమానులతో పాటు సినీ ప్రముఖుల నుండి మంచి ప్రసంశలు కురిసాయి. అయితే మ్యాటర్ ఏమిటంటే, నేడు కొద్దిసేపటి క్రితం నేషనల్ అవార్డుల లభించిన సందర్భంగా ప్రత్యేకంగా అల్లు అర్జున్‌కి పుష్ప గుంచం అందించి మెగాస్టార్ చిరంజీవి దంపతులు అభినందించారు.

మనం సినిమా
manamcinema

## హెబ్బా పటేల్ అందాలు అడవి కాచిన వెన్నెలనా..?



కుమారి 21 ఎఫ్ సినిమాతో ఒక్కసారిగా క్రేజ్ తెచ్చుకుంది ముద్దుగుమ్మ హెబ్బా పటేల్. అంతకు ముందు వరుణ్ సందేష్‌తో కలిసి అలా ఎలా అనే సినిమా చేసింది. ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై వచ్చిన కుమారి 21 ఎఫ్ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. దాంతో ఈ చిన్నదానికి అవకాశాలు క్యూ కట్టాయి. తెలుగులో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది ఈ వయ్యారి. ప్రస్తుతం ఈ చిన్నదానికి సినిమా అవకాశాలు తగ్గాయి. దాంతో స్పెషల్ సాంగ్స్ లోనూ నటిస్తుంది. అంతే కాదు పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లోనూ నటించి మెప్పించింది ఈ బ్యూటీ. ప్రస్తుతం బడా హీరోల సినిమాల్లో ఛాన్స్ కోసం ఎదురుచూస్తుంది. అయితే సోషల్ మీడియాలో మాత్రం ఈ అమ్మడు చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రకరకాల ఫోటోలు షేర్ చేసి అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా హెబ్బా పటేల్ వదిలిన ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. మెరూన్ కలర్ డ్రస్‌లో మెరుపులు మెరిపించింది హెబ్బా. ఈ ఫోటోలకు నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ చిన్నది హీరోయిన్‌గా కాకపోయినా సెకండ్ హీరోయిన్‌గా అయినా హెబ్బా పటేల్ అవకాశాలు అందుకుంటుందేమో చూడాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidu pet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.